




# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

సంపుటి: 4 సంచిక: 78, పేజీలు - 08

బుధవారం, జులై 17, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati







# పాస్ బుక్కే ఆధారం

## - 18 నుంచే రుణమాఫీ అమలు

- పాస్ బుక్ ఆధారంగానే రుణమాఫీ ఉంటుందన్న రేవంత్
- కుటుంబాన్ని గుర్తించేందుకే రేషన్ కార్డు నిబంధన అని వెల్లడి
- సాయంత్రానికల్లా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయన్న సీఎం



**తెలంగాణలో పంట రుణాల మాఫీకి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైన సంగతి తెలిసిందే. అయితే రుణమాఫీకి రేషన్ కార్డు ఉండాలనే నిబంధన అందరినీ గందరగోళానికి గురి చేసింది. ప్రభుత్వంపై విపక్షాలు విమర్శలు ఎక్కుపెట్టాయి. ఈ నేపథ్యంలో ఈ అంశంపై సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు.**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ప్రభుత్వం రుణమాఫీకి ఏర్పాట్లు శరవేగంగా చేస్తోంది. ఆగస్టు పదిహేనో తేదీలోపు రుణమాఫీ చేసి చూపిస్తానని సీఎం రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. అప్పటి వరకూ కాకండా ముందుగానే రైతుల అకౌంట్లలో రూ. లక్ష జమ చేయాలని నిర్ణయించారు. ఈ నెల 18న లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేయనున్నారు. 18 సాయంత్రం లోగా రైతుల రుణఖాతాల్లో నిధులు జమ అవుతాయి. అదే రోజు రైతు వేదికల్లో రుణమాఫీ లబ్దిదారులతో సంబరాలు నిర్వహిస్తారు. ఇందులో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు,ప్రజాప్రతినిధులు పాల్గొంటారు. రుణమాఫీ నిధులు పక్కదారి పట్టకుండా బ్యాంకర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇస్తారు. రుణమాఫీ కోసం ప్రభుత్వం విడుదల చేసిన నిధులను ఇతర ఖాతాల్లో జమచేసుకుంటే బ్యాంకర్ల పైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు.

### కుటుంబానికి రూ. రెండు లక్షలు

తెలంగాణలో భూమి ఉన్న ప్రతి రైతు కుటుం బానికి రూ.2 లక్షల మేర రుణమాఫీ

6లో

## నెలరోజుల్లోగా
# రేషన్ కార్డులు ఇవ్వండి

## - సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు




**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** వలస కార్మికులకు సంబంధించి రేషన్ కార్డులు జారీ చేయడంలో దేశంలోని ఆయా రాష్ట్రాలు చేస్తున్న ఆలస్యాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా పరిగణించింది. ఈ క్రమంలోనే తాజాగా కీలక ఆదేశాలు వెలువరించింది. వలస కార్మికుల రేషన్ కార్డుల వెరిఫికేషన్‌ను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించింది. ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి బతుకుదెరువు కోసం వచ్చిన వలస కార్మికులకు నెలరోజుల్లోగా ప్రక్రియను మొత్తం పూర్తి చేసి రేషన్ కార్డులు అందించాలని ఆదేశాలు వెలువరించింది. ఈ సందర్భంగానే రేషన్ కార్డుల కోసం ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకున్న దాదాపు 8 కోట్ల వలస కార్మికుల వెరిఫికేషన్ ప్రక్రియను వివిధ రాష్ట్రాలు ఆలస్యం చేయడంపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఇలాంటి పరిస్థితి చాలా

6లో

## ఎవరి శాఖల పని
# వాళ్లు చేయండి

## - కేబినెట్ భేటీ తర్వాత మంత్రులకు చంద్రబాబు క్లాస్



అమరావతి (ప్రశ్న న్యూస్) మంత్రులకు చంద్రబాబు క్లాస్ పీకారు. మంత్రి వర్గ సమావేశంలో నిర్ణయాలు తీసుకున్న తర్వాత అధికారులను పంపించిన తర్వాత చంద్బాబు మాట్లాడారు. ఈ సందర్భంగా కొంత మంది మంత్రుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు.

6లో

# మారని జేఎన్టీయూ తీరు

## - క్యాంటిన్‌లో ఫుడ్ తింటున్న పిల్లి





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కేపీహెచ్‌బీలో ఉన్న జేఎన్టీయూ కూకట్ పల్లి హాస్టల్ లో విద్యార్థులకు వడ్డించాల్సిన ఆహారంపై ఆందోళన నెలకొంది. ఎందుకంటే ఆ హాస్టల్‌లోని క్యాంటిన్‌లో ఉన్న వంట పాత్రల వద్ద పిల్లి తిరుగుతూ వాటిలోని ఆహార పదార్థాలు తింటోంది. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. అయితే, ఫుడ్ సేఫ్టీ అధికారులు ఇటీవల జేఎన్టీయూ హాస్టల్‌లో తనిఖీలు చేయగా క్యాంటీన్ నిర్వహణ చాలా దారుణంగా ఉందని గుర్తించారు. వంట గదిలో ఎక్కడిపడితే అక్కడ కూరగాయల వ్యర్థాలు ఉన్నట్లు గుర్తించారు.

6లో

## తెలంగాణలో రేషన్ కార్డు లేకుండానే
# ఆరోగ్యశ్రీ సేవలు

## - రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో అవసరం ఉన్న అందరికీ ఆరోగ్య శ్రీసేవలు అందేలా చూడాలన్నారు సీఎం రేవంత్ రెడ్డి. కేవలం రేషన్ కార్డు ఉన్న వాళ్లకే ఆరోగ్యశ్రీ సేవలు అందించొద్దని అందరికీ సేవలు అందుబాటులో ఉంటారన్నారు. ఆరోగ్య శాఖపై సమీక్షలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. తెలంగాణలో రేషన్ కార్డు లేకపోయినా సరే ఆరోగ్యశ్రీ సేవలు అందాలని

6లో

# ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు

## - కీలక నిర్ణయాలకు ఆమోదం

- ముగిసిన ఏపీ కేబినెట్ భేటీ
- మంత్రులతో రాజకీయ అంశాలపై చంద్రబాబు చర్చ
- ఉచిత ఇసుక విధానంలో మంత్రులు, ఎమ్మెల్యేలు జోక్యం చేసుకోవద్దని స్పష్టీకరణ





**అమరావతి (ప్రశ్న న్యూస్)** సచివాలయం వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఏపీ కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు బిల్లుకు ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అలాగే నూతన ఇసుక విధానంపైనా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కొత్త ఇసుక పాలసీకి, పౌరసరఫరాల

6లో

# కవితకు అస్వస్థత

## - వెంటనే ఆస్పత్రికి తరలింపు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అరెస్టయి, జ్యుడీషియల్ ఖైదీగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అస్వస్థతకు గురయ్యారు. ప్రస్తుతం తీహార్ జైలులో ఉన్న కవిత ఉన్నట్టుండి కళ్లు తిరిగి పడిపోవటంతో జైలు అధికారులు ఆమెను వెంటనే దీన్ దయాల్ ఆస్పత్రికి తరలించారు. నాలుగు నెలలుగా జైలులోనే ఉంటున్న కవిత రెండు రోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడుతున్నట్టు తెలుస్తోంది. అయితే గత కొంతకాలంగా లోబీపీతో బాధపడుతున్న కవిత అరెస్టయిన సమయంలో కూడా అదే సమస్యతో ఉన్నారు. దీంతో వైద్యులు

6లో

## విద్యా దీవెన స్థానంలో
# పాత ఫీజు రీఎంబర్స్ మెంట్ స్కీమ్

## - అధికారులకు మంత్రి నారా లోకేష్ ఆదేశాలు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్ విధానంపై ఫోకస్ చేసింది. విద్యార్థులకు ట్యూషన్ ఫీజు అందేలా చేయడంలో భాగంగా ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఉన్నతవిద్య శాఖపై అధికారులతో మంగళవారం నాడు సమీక్ష నిర్వహించారు. విద్యా దీవెన, వసతి దీవెన స్థానంలో పాత ఫీజు రీఎంబర్స్ మెంట్ విధానాన్ని అమలు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు మొదలుపెట్టింది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని పలు కాలేజీలలో చదువుకుంటున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ విధానం అమలు చేసేందుకు విధివిధానాలను రూపొందించాలని ఏపీ విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ వసతి దీవెన, విద్యాదీవెన సంబంధించి వైసీపీ ప్రభుత్వం 3,480 కోట్లు బకాయిలు పెట్టిందన్నారు. బకాయిల కారణంగా విద్యార్థుల సర్టిఫికెట్లు ఆయా కాలేజీల్లో నిలిచిపోయినట్లు తెలిపారు. గత ప్రభుత్వ అనాలోచిత విధానాల వల్ల విద్యార్థుల భవిష్యత్ అగమ్యగోచరంగా తయారైందన్నారు.
ఏపీలో కళాశాలల్లో డ్రగ్స్ ను నిరోధించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి లోకేష్ ఆదేశించారు. ఇందుకోసం ప్రత్యేకంగా నోడల్ ఆఫీసర్లు నియామించిన సరేనన్నారు. డ్రగ్స్ వల్ల కలిగే నష్టం, సమస్యలు, కేసులపై విద్యార్థులకు అవేర్ నెస్ తెచ్చేందుకు స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలని మంత్రి లోకేష్ చెప్పారు.

### లెక్చరర్ పోస్టుల భర్తీపై చర్చ

ఏపీలో 3,220 లెక్చరర్ పోస్టుల భర్తీకి తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి లోకేష్ ఈ సమావేశంలో చర్చించారు. న్యాయపరమైన

6లో

# రుణమాఫీ నిబంధనలే రైతులకు ఉరితాడు

## - సగం మందిని మాఫీ చేసే కుట్ర



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో రైతుల రుణమాఫీ అంశంపై రాజకీయాలు జరుగుతున్నాయి. రైతులకు మేలు జరుగుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతుంటే, రుణమాఫీ మార్గదర్శకాలు లబ్దిదారులను తగ్గిస్తాయని, సగం మంది రైతులకు అన్యాయం జరుగుతుందని ప్రతిపక్ష బీఆర్ఎస్ తో పాటు బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. రైతు రుణమాఫీ నిబంధనలు రైతులపాలిట ఉరితాడుగా మారతాయంటూ బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రెండు పర్యాయాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఎలాగైనా ఓడించాలని కాంగ్రెస్ నేతలు అడ్డగోలు హామీలు

6లో

## విద్యుత్ కమిషన్‌పై
# కేసీఆర్‌కు స్వల్ప ఊరట

## - జస్టిస్ నరసింహారెడ్డిని మార్చాలని సుప్రీంకోర్టు ఆదేశం

- విద్యుత్ కమిషన్ ఛైర్మన్ ప్రెస్‌మీట్ ఎలా పెడతారు.?
- తప్పుబట్టిన సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్
- కమిషన్‌కు కొత్త ఛైర్మన్‌ను నియమించాలని ఆదేశం

6లో



## మంత్రి ఉత్తమ్‌కు వినతి పత్రం ఇచ్చిన

# పెద్దపల్లి జిల్లా ఎమ్మెల్యేలు

- నీటిపారుదల మంత్రితో మంత్రి శ్రీధర్ బాబు చర్చ
- వినతి పత్రం ఇచ్చిన ఎమ్మెల్యే , విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- హాజరైన ఎమ్మెల్యేలు మక్కాన్ సింగ్ ఠాకూర్, విజయరమణ రావు







**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదారాబాద్ లోని తెలంగాణ సచివాలయంలో మంగళవారం రోజు జరిగిన సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయరమణరావు, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డినీ కలిసి పలు అంశాలపై వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ధర్మపురి నియోజకవర్గానికి సంబంధించినటువంటి పత్తిపాక రిజర్వాయర్, లింగాపూర్ మరియు మ్యాదర గండి, జంగల్ నాల వంటి నిలిచిపోయిన ప్రాజెక్టుల విషయంలో లక్ష్మణ్ కుమార్ గారు వినతి పత్రం అందజేశారు. దానికి సానుకూలంగా స్పందించిన మంత్రి గారు రానున్న బడ్జెట్ సమావేశాల్లో వీటిని పొందుపరచి సాధ్యమైనంత త్వరగా ప్రాజెక్టును పూర్తి చేసి రైతులకు నీరు అందించేందుకు కృషి చేస్తామన్నారు.

### రూ.7 కోట్లు బకాయిలు రిలీజ్ చేయండి...

పత్తిపాక రిజర్వాయర్ సంబంధించిన విషయంలో పెండింగ్ ఉన్నటువంటి రూ. 7 కోట్ల నిధులను విడుదల చేయాలని వారి దృష్టికి తీసుకెళ్లగా దానికి కూడా మంత్రి గారు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యేలు తెలిపారు.

### రైతులకు నీరు అందించే విషయంలో ఎలాంటి వెనుకడుగు వేసేయలేదన్నారు.

ప్రాజెక్టులు పూర్తిచేసే విధంగా సంబంధిత అధికారులకు వెంటనే ఆదేశాలు ఇవ్వడం జరిగిందనీ, దానికి సంబదించి అన్ని రకాల చర్యలు తీసుకుంటామని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారని జిల్లా శాసన సభ్యులు తెలిపారు.

## నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్న కళాశాలల విద్యార్థులు,ప్రయాణికులు

**-ఆర్టీసీ అధికారుల ఇష్టానుసారం**

**అంబర్ పేట పటేల్ నగర్ చౌరస్తా వద్ద సమస్య తీరేది ఎప్పుడు**

**ఎప్పుడు ఏ సమయానికి ఆర్టిసి బస్సు వస్తుందో తెలియని దుస్థితి**



అంబర్ పేట (ప్రశ్న న్యూస్) బస్టాపుల్లో నిలుచున్న ప్రయాణికులకు ఆర్టీసీ బస్సు ఏ సమయానికి వస్తుందో తెలియదు. ఈరోజు ఒక టైం, రేపు మరో టైము, ఎల్లుండి ఇంకో టైం, సమయపాలన పాటించని ఆర్టీసీ అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తుండటం వలన వివిధ కళాశాలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇది అంబర్ పేట డివిజన్ పటేల్ నగర్ చౌరస్తా నుంచి బయలుదేరే ఆర్టీసీ బస్సు పరిస్థితి. ఉప్పల్ డిపోకు చెందిన113 ఎం/ జెడ్ ఆర్డినరీ బస్సు పటేల్ నగర్ చౌరస్తా నుంచి ప్రతిరోజు గతంలో ఉదయం ఎనిమిది గంటల పది నిమిషాలకు బయల్దేరి మెహదీపట్నం వెళ్ళేది. ఈ సమయం వివిధ కళాశాలకు వెళ్లే విద్యార్థులకు పూర్తిగా అనుకూలంగా ఉండేది. అయితే గత మూడు రోజుల నుంచి ఈ ఆర్టీసీ బస్సు టైమింగ్ మార్చారు. ఉదయం 8 గంటలకే ఈ బస్సు బయలుదేరుతుండటంతో విద్యార్థులు ముఖ్యంగా బాలికలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బస్సు ముందే వెళ్ళిపోతుండడంతో విద్యార్థులు తప్పనిసరి పరిస్థితుల్లో ఆటోలను ఆశ్రయించాల్సి వస్తుంది. విద్యార్థులు ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పాత టైమింగ్ ప్రకారమే ఉదయం 8 గంటల పది నిమిషాలకు బస్సు నడపాలని. కొత్త టైమింగ్ ను రద్దు చేయాలని విద్యార్థులు కోరుతున్నారు. అయితే బస్సు టైమింగ్ మార్చడంపై మంగళవారం ఉదయం కొంతమంది ప్రయాణికులు ఆర్టీసీ బస్సు కండక్టర్ ను వివరణ అడగగా నిర్లక్ష్యంగా సమాధానం చెప్పాడని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని పాత టైమింగ్ ప్రకారమే పటేల్ నగర్ నుంచి బస్సు నడపాలని కోరుతున్నారు.

# కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాల్సిందే

**- ప్రభుత్వానికి కళ్లు, చెవులు మీరేనంటూ వ్యాఖ్య - కలెక్టర్ల సదస్సులో సీఎం రేవంత్**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రభుత్వాలకు కళ్లు, చెవులు కలెక్టర్లేనని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సచివాలయంలో కలెక్టర్లు, ఎస్పీల సదస్సు నిర్వహించగా ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌తో పాటు మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రజాపాలన, ధరణి, వ్యవసాయం, హెల్త్, సీజనల్ వ్యాధులు, వన మహోత్సవం, మహిళా శక్తి, ఎడ్యుకేషన్, లా అండ్ ఆర్డర్, భద్రతా సంబంధిత సమస్యలు, యాంటి డ్రగ్ క్యాంపెయిన్ వంటి అంశాలపై సమీక్ష నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్ ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే పారదర్శకంగా కలెక్టర్ల బదిలీలు నిర్వహించామని చెప్పారు. ఒక శంకరన్, ఒక శ్రీధరన్ లా సామాన్య ప్రజలు ఎప్పుడూ గుర్తు పెట్టుకునేలా పనిచేయాలని కలెక్టర్లకు సూచించారు. 'డిసెంబర్ 24, 2023న కలెక్టర్లతో మొదటిసారి సమావేశం నిర్వహించాం. ప్రజాపాలన ద్వారా దరఖాస్తులు స్వీకరించి నిజమైన లబ్ధిదారులను గుర్తించాలని ఆ సమావేశంలో ఆదేశించాం. ఎన్నికల కోడ్ ముగియగానే పారదర్శకంగా కలెక్టర్ల బదిలీలు నిర్వహించాం. ప్రభుత్వానికి కళ్లు, చెవులు మీరే.. కలెక్టర్లలో వివిధ రాష్ట్రాల నుంచి ఇక్కడికి వచ్చినవారు ఉన్నారు. తెలంగాణ సంస్కృతిలో భాగస్వామ్యమైతేనే మీరు ప్రజలకు సరైన సేవలు అందించగలుగుతారు. తెలంగాణను మీ సొంత రాష్ట్రంగా భావించి పనిచేయాలి.ప్రజలకు ప్రయోజనం చేకూరేలా మానవీయ కోణంలో మీ నిర్ణయాలు ఉండాలి. క్షేత్ర స్థాయిలో ప్రజల ఆలోచన ఏంటో తెలుసుకోండి. కేవలం ఏసీ గదులకే పరిమితమైతే మీకు కూడా ఎలాంటి సంతృప్తి ఉండదు. మీ ప్రతీ చర్య ఇది ప్రజా ప్రభుత్వం అని ప్రజలకు తెలిసేలా ఉండాలి. ఈ ప్రజా ప్రభుత్వంలో పారదర్శక ప్రజాహిత పాలన అందించాలి. సంక్షేమం, అభివృద్ధిని బ్యాలెన్స్ చేస్తూ ముందుకు తీసుకెళ్ళాల్సిన బాధ్యత మీపైనే ఉంది. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాల్సిందే ప్రతీ పేద విద్యార్థి కోసం ప్రభుత్వం ప్రతీ నెలా రూ.85 వేలు ఖర్చు పెడుతోంది. తెలంగాణ పునర్నిర్మాణంలో విద్యా వ్యవస్థ అత్యంత కీలకం. విద్యావ్యవస్థ దెబ్బతినకుండా చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ స్కూళ్లు, ప్రభుత్వ ఆసుపత్రులను పర్యవేక్షించాల్సిన బాధ్యత కలెక్టర్లు తీసుకోవాలి. కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్లు బదిలీ అయితే.. విద్యార్థులు సొంత కుటుంబ సభ్యుడిలా స్పందించారు. కలెక్టర్లు బదిలీ అయినా ప్రజల నుంచి అలాంటి స్పందన వచ్చేలా మీ పనితనం ఉండాలి. ప్రజావాణి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి. ఆరు గ్యారంటీలను పారదర్శకంగా అమలు చేసే బాధ్యత మీపైనే ఉంది. ఇది ప్రజా ప్రభుత్వం అని ప్రజలకు విశ్వాసం కల్పించాలి.' అని కలెక్టర్లకు సీఎం రేవంత్ రెడ్డి దిశా నిర్దేశం చేశారు.

## విద్యార్థులను పరామర్శించిన ఆర్డీఓ కిరణ్ కుమార్

**- విద్యార్థుల ఆరోగ్యం మెరుగ్గా ఉందన్నారు**

**- గూడూరు ఆర్డీఓ కిరణ్ కుమార్**



నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్) గూడూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నాయుడుపేట అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులందరికీ ఆరోగ్య పరిస్థితి మెరుగ్గా ఉందని వైద్యుల ఎప్పటికప్పుడు పరీక్షల నిర్వహిస్తున్నారని గూడూరు ఆర్డీఓ కిరణ్ కుమార్ వెల్లడించారు. నాయుడుపేట అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులు కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురై నాయుడుపేట, గూడూరు ,నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. మంగళవారం గూడూరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న నాయుడుపేట అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులను గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ పరామర్శించి ఆరోగ్యం పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి పై ఆర్డీఓ కిరణ్ కుమార్ వైద్యులతో చర్చించారు.అనంతరం ఆర్డీఓ మాట్లాడుతూ కలుషితమైన ఆహారం తిని విద్యార్థులు అస్వస్థతకు గురై 30 మంది విద్యార్థులు గూడూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారని తెలిపారు ప్రస్తుతం చిన్నారుల పరిస్థితి బాగుందని ఇద్దరిని నెల్లూరు గవర్నమెంట్ హాస్పిటల్ కి పంపించడం జరిగిందని ఎప్పటికప్పుడు వైద్యులు వైద్య సేవలుఅందిస్తున్నారన్నారు.ఆసుపత్రిలో పారిశుధ్యం మెరుగ్గా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.అదే విధంగా అక్కడే ఉన్న విద్యార్థులు తల్లిదండ్రులతో కూడా చర్చించారు. ఆర్డీవో వెంట మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్ డాక్టర్ షరీనా, వైద్యులు ఉన్నారు.

# దేవాలయాన్ని రూపురేఖలు మార్చిన లెక్కల మల్లికార్జునరావు

- శిథిలమవుతున్న పురాతన చారిత్రక దేవాలయానికి పూర్వ వైభవం తీసుకువచ్చిన లెక్కల మల్లికార్జునరావు
- దాతల సహకారంతో నూతన దేవాలయం నిర్మాణం - లెక్కల మల్లికార్జునరావు అభినందిస్తూన దాతలు గ్రామ ప్రజలు,మండల ప్రజలు.







**ఓజిలి (ప్రశ్న న్యూస్)** ఓజిలి మండలం లోని సగుటూరు గ్రామంలో వెలసియున్న అలనాడు ఎంతో పేరు ప్రఖ్యాతులు గడించిన పార్వతి దేవి సమేత పరమేశ్వర స్వామి పురాతన రాజుల కాలం నాటి పురాతన చారిత్రక కలిగిన ఈ ఆలయం ధూపదీప నైవేద్యాలకు నోచుకోకుండాపోయింది. ఆ గ్రామ యువకుడు లెక్కలు మల్లికార్జునరావు గ్రామస్తులతో కలిసి ఆలయాన్ని నిర్మించాలనుకున్నారు. దాతల సహకారం కోసం అహర్నిశలు కృషి చేశారు. పత్రిక ముఖంగా కూడా తెలియజేశారు. దాతలు ముందుకొచ్చి ఏళ్లుగా శిథిలావస్థలో ఉన్న ఆలయాన్ని పునర్నిర్మాణం చేసి పూర్వవైభవం తీసుకువచ్చారు లెక్కల మల్లికార్జునరావు. దాతలు సహకారంతో లెక్కల మల్లికార్జునరావు, గ్రామస్తుల ఆధ్వర్యంలో పార్వతి దేవి సమేత పరమేశ్వర స్వామి పురాతన రాజుల కాలం నాటి పురాతన చారిత్రక కలిగిన దేవాలయానికి ఎట్టకేలుగా నిర్మించారు. వెంకటగిరి రాజాలు రాజ్య పరిపాలన చేసే క్రమంలో ఓజిలి మండలం లోని సగుటూరు కేంద్రంగా పరిపాలన సాగించే వారిని పురాణాలు చెబుతున్నాయి. అదే క్రమంలో సుమారు రెండు వందల సంవత్సరాల క్రితం ఈ గ్రామాల్లో శివాలయాలు నిర్మాణం అత్యంత సుందరంగా తీర్చిదిద్దారు. ఈ ఆలయానికి పూర్వ వైభవం రాబోవుతుండడంతో లెక్కలు మల్లికార్జునరావు నిర్మాణానికి కృషి చేసిన ఆయనను దాతలు, గ్రామస్తులు, మండల ప్రజలు వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నారు. సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## ఈ నెల 18 నుంచి జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు ప్రారంభం.

**ఉమ్మడి నెల్లూరు జిల్లాఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు**



నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) ఈ నెల 18 వ తేది నుంచి 28 వ తేది వరకు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతుందని ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు తెలిపారు. గూడూరు జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ బలోపేతానికి కష్టపడిన కార్యకర్తలకు, వారి కుటుంబాలకు భరోసా కల్పించాలనే ఉద్దేశంతో జనసేన పార్టీ నాల్గవ విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించేందుకు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నిర్ణయించారన్నారు. ఈ నెల 18 నుంచి 28 వ తేది వరకు అనగా 10 రోజులపాటు జరిగే ఈ కార్యక్రమాన్ని నాయకులు ఒక యజ్ఞం లా భావించి గ్రామస్థాయిలో తీసుకువెళ్లాలని కోరారు. అనంతరం పీఓసీ కె మోహన్ మాట్లాడుతూ క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు 5 లక్షల ప్రమాద జీవిత భీమా, 50 వేల రూపాయలు ప్రమాద భీమాసౌకర్యం లభిస్తుందని తెలిపారు. గూడూరు నియోజకవర్గ పరిధిలోని జనసేన నాయకులు, పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులు, అభిమానులు క్రియాశీలక సభ్యత్వం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శులు కుందర్తి నాగార్జున, వంశీ, మండలాల అధ్యక్షులు, నాయకులు దామవరపు బాల సుబ్రమణ్యం, రౌతు శివకుమార్, గోను క్రాంతి కుమార్,అక్బర్, సోమిసెట్టి మనోజ్, సుమన్, సాయి, వేణు, తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం


## కమలానికి మరాఠ శాపం...

బిజెపి పరిస్థితి మరింత దిగజారనుందా? ఆ పార్టీ బలం క్రమేపీ తగ్గిపోతుందా? 2029 ఎన్నికల్లో కమలం పార్టీ అధికారం కోల్పోవడం ఖాయమా? కాషాయ దళానికి మిత్రులు సైతం కరువు అవుతారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా ఈ అనుమానాలకు బలం చేకూరుస్తున్నాయి. మొన్నటి ఎన్నికల్లో చావు తప్పి కన్ను లొట్టబోయిన విధంగా అధికారంలోకి రాగలిగారు. నెలరోజుల తిరగకముందే అసెంబ్లీ ఉప ఎన్నికల రూపంలో బిజెపికి గట్టి షాక్ తగిలింది. దానికి మించి కాంగ్రెస్ పార్టీ పుంజుకోవడం కూడా.. ఆ పార్టీని కలవరపెడుతోంది. ముమ్ముందు ఇలాంటి ఓటములు తప్పవని సంకేతాలు వస్తుండడంతో ఆందోళన నెలకొంది.ప్రాంతీయ పార్టీలను చీల్చి చెండాడడంలో బిజెపి చేసిన రాజకీయం అందరికీ తెలిసిన విషయమే. సుదీర్ఘకాలం నమ్మదగిన మిత్రుడిగా ఉన్న నవీన్ పట్నాయక్ ను దారుణంగా దెబ్బతీసింది బిజెపి. 2000 నుంచి 2024 వరకు బిజెపిని చాలా గౌరవించారు. బిజెపి నాయకత్వానికి ఎదురెళ్లిన దాఖలాలు కూడా లేవు. బిజెపి ప్రతిపక్షంలో ఉన్నా, అధికార పక్షంలో ఉన్నా.. కష్టంలో ఉన్నప్పుడు మాత్రం అండగా నిలిచారు. కానీ అదే నవీన్అనారోగ్యానికి గురయ్యారని.. ఆయనకు పాలన చేతకాదని చెప్పుకొచ్చారు. శ్రీ జగన్నాథుడి రత్న భాండాగారం తెరవలేని అసమర్థుడని ముద్రవేశారు. దేశంలోనే ఒక ఔన్నత్యమైన ముఖ్యమంత్రిని పదవి నుంచి దూరం చేశారు.భారతీయ జనతా పార్టీ చేసిన రాజకీయం పుణ్యమా అని మహారాష్ట్రలో రెండు శివసేన పార్టీలు, రెండు ఎన్సీపీలు పుట్టుకొచ్చాయి. ఆ రెండు పార్టీలను చీల్చి.. వాటి డూప్లికేట్స్ కు అసలైన హోదా కల్పించారు. అసలైన పార్టీలు అంత వేగంగా నిర్వీర్యం అవుతాయి అన్న విషయాన్ని గ్రహించలేకపోయారు. సాధారణంగా ప్రాంతీయ పార్టీలు ఒక వ్యక్తి, కుటుంబం మీద ఆధారపడి ఉంటాయి. వేరే వారికి ఆ పార్టీని కట్టబెట్టినంత మాత్రాన ప్రజలు మారిపోరు. ఇప్పుడు మహారాష్ట్రలో కనిపిస్తుంది అదే. బిజెపి పట్ల మొన్నటి వరకు సానుకూలత ఉన్నా.. తమ రాష్ట్రంలో రాజకీయంగా వ్యవహరించిన తీరుప్రజలు గ్రహించారు. వచ్చే నాలుగు నెలల్లో జరిగే ఎన్నికల్లో తమ శక్తి యుక్తులను చూపించనున్నారు. మహారాష్ట్రలో బిజెపి చేసిన రాజకీయం కారణంగా అక్కడ ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ఉద్ధవ్ నేతృత్వంలోని అసలైన శివసేన, శరద్ పవర్ నేతృత్వంలోని అసలైన ఎన్సిపి మళ్లీ పట్టు నిరూపించుకున్నాయి.మహారాష్ట్రలో విపక్షాల ఐక్యతకు బిజెపి చర్యలే కారణం. వచ్చే ఎన్నికల్లో ప్రణాళికాబద్ధంగా పోటీకి కాంగ్రెస్, శివసేన, ఎన్సిపి ఇప్పటికే చర్చలు ప్రారంభించాయి. షిండే ప్రభుత్వం పై ప్రజల్లో సానుకూలత లేదని పార్లమెంట్ ఎన్నికలు నిరూపించాయి. అందుకే కాంగ్రెస్ కూటమి ప్రభుత్వం గట్టిగానే ప్రయత్నాలు ప్రారంభించింది. సానుకూలంగా సర్వేలు సైతం వస్తున్నాయి. కేవలం బిజెపి కుటిల రాజకీయాల కారణంగా దారుణ దెబ్బ తగలడం ఖాయం. ఈ ఏడాది చివర్లో జరగనున్న మహారాష్ట్ర ఎన్నికలతో దేశంలో బిజెపి పతనం ప్రారంభం అవుతుందని విశ్లేషణలు సైతం ప్రారంభమయ్యాయి. అందుకే ఇప్పుడు మోదీజాగ్రత్తగా నడుచుకుంటున్నారు.మిత్రులతో సఖ్యతగా గడుపుతున్నారు. అయితే మూడోసారి అధికారంలోకి రావడంతో వ్యతిరేకత సాధారణమని.. దానిని అధిగమించగలమని బిజెపి చెబుతోంది.బిజెపికి ఇప్పుడున్న మిత్రులు కూడా ఎన్ని రోజులు ఉంటారో తెలియదు. ముఖ్యంగా బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ తరచు కూటమిలను మార్చుతుంటారు. ఆయనకు ప్రధానమంత్రి పదవి చేయాలని బలంగా ఉంది. అది వీలు కాకపోవడం వల్లే ఇండియా కూటమి నుంచి ఎన్డీఏలోకి వచ్చారు. బీహార్అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోతే ఆయన తప్పకుండా బిజెపికి ఎదురు తిరుగుతారు. ఏపీ సీఎం చంద్రబాబు సైతం బిజెపిని నమ్మడం లేదు. రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగంగానే ఆయన ఎన్డీఏతో సఖ్యతగా ఉన్నారు. తనను నమ్మిన ప్రాంతీయ పార్టీలను బిజెపి ఏ స్థాయిలో మోసం చేసిందో అందరికీ తెలిసిన విషయమే. అందుకే ప్రస్తుతం మిత్రులు సైతం అంటీ ముట్టనట్టుగా మాత్రమే ఉన్నారు. మహారాష్ట్రలోప్రతికూల ఫలితాలు వచ్చిన మరుక్షణం నుంచి బిజెపి గ్రాఫ్ గణనీయంగా తగ్గుముఖం పట్టడం ఖాయం.కాంగ్రెస్ పార్టీ పుంజుకుంటే.. గత పదేళ్లలో బిజెపి బాధిత పార్టీలన్నీ హస్తం గూటికి చేరడం ఖాయం. ఒక్కసారి కాంగ్రెస్ పార్టీఅధికారానికి దగ్గరగా వస్తే.. బిజెపి పతనం ప్రారంభం కావడం ఖాయం. అయితే ఇప్పటివరకు ఉత్తరాధి రాష్ట్రాలనే బిజెపి నమ్ముకుంది.ఇప్పుడు అదే రాష్ట్రాల్లో బిజెపికి ప్రతికూల ఫలితాలు వస్తున్నాయి. చివరకు బిజెపి పాలిత రాష్ట్రాల్లో జరిగిన ఉప ఎన్నికల్లో సైతం ప్రతికూల ఫలితాలు రావడం ఆందోళన కలిగిస్తోంది.ప్రస్తుతం జాతీయ స్థాయిలో బీజేపీకి మిత్రులు చాలా తక్కువ.బిజెపికి నమ్ముకున్న చాలా పార్టీలు మూల్యం చెల్లించుకున్నాయి. మహారాష్ట్రలో శివసేన, ఒడిస్సాలో నవీన్ పట్నాయక్ ఇదే మాదిరిగా మూల్యం చెల్లించుకున్నారు. నమ్మదగిన మిత్రులుగా ఉన్నటువంటి పార్టీలనే విభజించింది బీజేపీ. ఏకంగా నాయకత్వాలపై తిరుగుబాటు చేయించింది.

అందుకే బిజెపితో స్నేహం అంటేనే ఆలోచించుకోవాల్సిన పరిస్థితి రాజకీయ పార్టీలకు ఏర్పడింది. మొత్తంగా జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే దేశంలో బిజెపి గ్రాఫ్ పడిపోతున్నట్టు కనిపిస్తోంది. సరిగ్గా పదేళ్ల కిందట అంతులేని గ్రాఫ్ తో ప్రధానిగా ఎంపికయ్యారు మోడీ. కానీ దశాబ్ద కాలంలో పరిస్థితి తారు మారయ్యింది.

# పుణ్యపుడమిపై పన్నిద్దరాళ్వారులు

‘ఆళ్వారు’ అంటే, రక్షకుడు, భగవంతుని దూత, యోగి, పరమయోగి, భక్తి జ్ఞానమనే సాగరంలో మునిగి తేలినవారని అర్థాలున్నాయి. ఆళ్వార్ల పరంపరలో మొట్టమొదటిగా అవతరించిన ఆళ్వార్లు పొయ్గై ఆళ్వారు. తరువాత పుదత్తాళ్వారు, పేయాళ్వార్లు జన్మించి శ్రీ మహావిష్ణువును ఆరాధించి, తమ సంకీర్తనల(పాశురాలు) ద్వారా వైష్ణవ సాంప్రదాయనికి ప్రాచుర్యం కలిగించి ముందు తరాలకి ఆధ్యాత్మిక బాటనిపరిచి తరించిన మహనీయులు. ఈ ముగ్గురూ ముదలాళ్వారులు(మొదటి ఆళ్వారులు)గా ప్రసిద్ధికెక్కారు. మొత్తం పన్నెండుమంది ఆళ్వార్లు ఈ నేలపై జన్మించి విష్ణుభక్తితో తాము తరించి, జనులని తరింపచేసారు. వీరినే పన్నిద్దరాళ్వారులంటారు. వీరిలో ఆండాళ్ తల్లి మాత్రమే స్త్రీమూర్తి, మిగిలిన పదిన్నొక్క ఆళ్వార్లూ పురుష యోగులు కావడం విశేషం. అయితే మొత్తం పన్నెండుమంది ఆళ్వార్లూ క్రీ.శ.719-836 సంవత్సరాల మధ్య జన్మించిన వారే అని చరిత్రకారుల వాదన. ఈ లెక్కప్రకారం మొదలాళ్వారులు ముగ్గురూ క్రీ.శ.719లో జన్మించినవారిగా భావించవచ్చు. భగవంతుడి లీలలు ఎంత విచిత్రమో చూడండి. మొదలాళ్వారులైన పొయ్గై ఆళ్వారు, పుదత్తాళ్వారు, పేయాళ్వారు ముగ్గురూ ఒక్కొక్కరోజు తేడాతో ఈ ధరిత్రిపై ద్రవిడ దేశాన వేర్వేరు ప్రాంతాల్లో తన దూతలుగా జన్మింపజేయడం ఆ పరమాత్ముడి లీలకాకా మరేమిటి? ఈ మొదలాళ్వారులని యోగిత్రయం అని కూడా పిలుస్తారు. ఆళ్వార్లలో మొట్టమొదటి వారైన పొయ్గై ఆళ్వారు మహావిష్ణువు పాంచజన్యం అంశంతో కంచీపురంలో వుండే ఓ దివ్యసరోవరంలో కాంచన పద్మనుండి ఉద్భవించారు. వీరికి సరోయోగి, కాసారయోగి అనే పేర్లు కూడా వున్నాయి. విష్వక్సేనులంతటి వారితో పంచసంస్కారాలు చేయించుకున్నారు. ఆ శ్రీమన్నారాయణుడే, వెంకటాద్రిపై కొలువున్న కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వరుడనీ, ఈతనిని ధ్యానించినంత మాత్రానే అందరిని కరుణిస్తాడని ఆ శ్రీవారిని మంగళాశాసనం చేసారు.రెండవ ఆళ్వారులైన పూదత్తాళ్వారు లేక భూతయోగి శ్రీ మహావిష్ణువు కౌముదీ అంశంతో పొయ్గై ఆళ్వారు పుట్టిన మరుసటి రోజు మహాబలిపురంలో జీవంతి పువ్వు నుండి పుట్టారు. వీరు బ్రహ్మముద్ర గల దివ్యయోగులు. ఈతడు తిరుమల శ్రీవేంకటేశ్వరుణ్ణి పదకొండు పాశురాలతో మంగళాశాసనం చేసారు. శ్రీ మహావిష్ణువు త్రేతాయుగంలో శ్రీరామచంద్రుడుగా అవతరించి, రావణాసురుడిని వధించిన ఆ మహాత్ముడే కలియుగాన శేషాచలంలో శ్రీవేంకటేశ్వరునిగా నీరాజనాలు అందుకుంటున్నారని కీర్తించారు.ఇక యోగిత్రయంలో మూడవవాడైన పేయాళ్వారు శ్రీమహావిష్ణువు ఖడ్గాంశంతో జన్మించారు. వీరు పూదత్తాళ్వారు పుట్టిన మరుసటిరోజే జన్మించడం విశేషం. వీరు చెన్నపట్నం శెల్వకేశవస్వామి ఆలయంలో మణికైరవ తీర్థం (బావి)లో ఎర్రకలువ నుండి పుట్టారు. పేయ్ అంటే పిచ్చి, భ్రమలాంటి అర్థాలున్నాయి. నిత్యం భగవన్నామ స్మరణలో తనని తాను మరచిపోయి సామాన్య మానవులకి భిన్నంగా ప్రవర్తించటంతో వీరికి ఆ పేరు వచ్చింది. ఇతడిని మహాయోగి అని కూడా పిలిచేవారు. ఆదివరాహ క్షేత్రమైన తిరుమలలో వున్న వరాహ నరసింహస్వామిని ఈతడు పదిపాశురాలతో మంగళాశాసనం చేసారు.



అందులో ముఖ్యమైనది- ‘మదపుటేనుగులు తమలో తాము పోరాడుతూ, తళ తళ మెరిసే రాళ్ళలో ప్రతిబింబించే తమ రూపాలని చూసుకుని వేరే ఏనుగులని భ్రమిస్తూ తమ దంతాలలోని ముత్యాలని ఆ వెంకటాద్రిపై కురిపిస్తుంటాయి. త్రేతాయుగంలో శ్రీమహావిష్ణువు వరహునిగా తన కొమ్ములతో సముద్రం నుండి భూమిని కాపాడిన ఆ శ్రీహరే నేటి పవిత్రమైన ఈ వెంకటాద్రిపై కొలువున్న ఈ ‘వరాహుడంటూ’ కీర్తించారు.ఈ ఆళ్వార్లు ముగ్గురూ విష్ణుభక్తులై, ద్రావిడ దేశంలో వైష్ణవ క్షేత్రాలని సందర్శిస్తూ దేశ సంచారం చేసేవారు. పొయ్గై ఆళ్వారు విష్ణువుని నూరు పాశురాలతో కీర్తించిన ప్రబంధమే ముదల్ తిరువన్దాది. పూదత్తాళ్వారు నూరు పాశురాలతో కీర్తించిన ప్రబంధం ఇరణ్ణాం తిరువన్దాది, పేయాళ్వారు వంద పాశురాలతో కీర్తించిన ప్రబంధం కమున్ణాం తిరువన్దాది అనే పేర్లతో ద్రావిడనాట ప్రసిద్ధికెక్కాయి. పన్నిద్దరు ఆళ్వారుల మొత్తం 24 దివ్య ప్రబంధాలు, శ్రీ రామానుజుల నూత్తందాది ప్రబంధంతో కలిపి మొత్తం 25 దివ్య ప్రబంధాలని నాలాయిర దివ్య ప్రబంధంగా ద్రవిడనాట ప్రసిద్ధికెక్కాయి. ఈ నాలాయిర ప్రబంధంలో మొత్తం నాలుగువేల పైచిలుకు పాశురాలుండటం గమనార్హం. ‘భగవద్గుణంగలిల్ ఆళంగార్ పట్టవరగళ్ ఆళ్వార్ గళ్’ అని వైష్ణవ ఆచార్యుల నిర్వచనం. భగవంతుని సుగుణాలని నిత్యం అనుభవిస్తూ తన్మయం చెందేవారే ఆళ్వారులు. వైష్ణవ వ్మాయం ఈ మొదలళ్వార్లతో ప్రారంభింపబడి ద్రవిడనాట మిక్కిలి ప్రసిద్ధికెక్కింది. ఆ తరువాత జన్మించిన తొమ్మిది మంది ఆళ్వారులేగాక సాక్షాత్ శ్రీమద్రామానుజాచార్యులు కూడా తమ విశిష్టాద్వైతంతో మొత్తం భారతదేశంలో వైష్ణవమతానికి బహుళ ప్రాచుర్యం కలిగించడంలో ముదలళ్వారులు వేసిన భక్తిబాట ఎంతో తోడ్పడింది.




# పెద్ద పోచమ్మ చల్లంగా చూడమ్మా

## - వైభవంగా గాండ్ల పట్టణ సంఘం బోనాలు



నిజామాబాద్(ప్రశ్న న్యూస్) కార్యక్రమంలో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్యనారాయణ గుప్తా నిజామాబాద్ నగరంలో గాండ్ల పట్టణ సంఘం ఆద్వర్యంలో బోనాల పండుగ అత్యంత వైభవంగా నిర్వహించారు. అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్యనారాయణ గుప్తా కూడా ఊరేగింపులో పాల్గొన్నారు. గోల్ హనుమాన్ వద్ద ఉన్న సిర్ణాపల్లి గడి నుంచి మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు ఊరేగించారు.అంగడి బజార్ లోని పెద్ద పోచమ్మ మందిరం బోనాలు తీశారు. డప్పు చప్పుళ్ళు పోతురాజుల విన్యాసాల నడుమ ఆనందోత్సాహాలతో బోనాల ఊరేగింపు సాగింది.అనంతరం అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. మళ్ళీ అక్కడి నుంచి సిర్ణాపల్లి గడి వద్ద ఉన్న శ్రీ గాండ్ల సంఘం వరకూ మహిళలు తిరిగి వచ్చిన మహిళలు సభ్యులు అంతా ఇళ్లకు తిరిగి వెళ్లారు.ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పోలీస్ కళాబృందంచే ప్రజలకు నేరాలపై అవగాహన

## - హెల్మెట్ బరువు కాదు బాధ్యత

ధర్పల్లి(ప్రశ్న న్యూస్)నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో పోలిస్ కమిషనర్ . కల్మేశ్వర్ ఆదేశాల మేరకు నిజామాబాద్ పోలీస్ కళా బృందం వారి ఆధ్వర్యంలో ధర్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోనీ ఆదర్శ పాఠశాల, కళాశాల స్టూడెంట్స్ కి చక్కని నాటిక,పాటలతో అవగాహన కల్పించారు.యువత గంజాయి, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి. వాహనదారులు హెల్మెట్ ధరించాలి హెల్మెట్ బరువు కాదు బాధ్యత గా జీవించు జివించనివ్వు రోడ్డు భద్రత నియమాలు పాటించు.మహిళల భద్రత కోసం రక్షణగా నిజామాబాద్ షీ టీమ్ రక్షణ కల్పిస్తుంది.నిజామాబాద్ షీ టీం నెంబర్ 8712659795 లేదా డైల్ 100 కి ఫోన్ చేయగలరు.మొబైల్ ఫోన్ దొంగిలించిన, పోగొట్టుకున్న. సి ఇ ఐ ఆర్ పోర్టల్ ద్వారా ఫోన్ రికవరి చేయడం జరుగుతుంది.అత్యవసర సమయంలో డయల్ 100 ఉపయోగించండి. మూడ నమ్మకాలు నమ్మవద్దు మంత్ర తంత్రాలు పారద్రోలాలి.ప్రతి గ్రామంలో సీసీ కెమేరాలు ఏర్పాటు చేసుకోవాలి,సీసీ కెమెరాలు వల్ల గ్రామం సురక్షితంగా ఉంటుంది, ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం.ఆన్లైన్



మోసాలు గురించి అప్రమత్తంగా ఉండాలని వివరించారు,దీనికి సంబంధించి టోల్ ఫ్రీ నెంబర్ 1930 చేయగలరు. గల్ఫ్ దేశాలకు వెళ్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండండి. నకిలీ ఏజెంట్లు నిరుద్యోగులకు మాయమాటలు, లేనిపోని ఆశలు, అత్యశలు చూపించి మోసం చేస్తున్నారు, కావున ప్రజలు జాగ్రత్తగా ఉండండి. అందరూ శాంతియుతంగా అన్నదమ్ముల్లా



కలిసిమెలసి ఉండాలి.సమాజంలో జరుగతున్న నేరాలు, చట్టాల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ధర్పల్లి పోలీస్ స్టేషన్ యే ఎస్ ఐ రాజేంద్ర ప్రసాద్ ,టీజీ మోడల్ స్కూల్ కాలేజ్ ప్రిన్సిపాల్ రాజేంద్ర సాహెబ్ కళాబృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# పెద్దపల్లి జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ పుట్ట మధు మంత్రిపై ఆరోపణలు.



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని మున్సిపల్ పరిధిలోని రాజగృహలో ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్లో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమాల పైన ఆరోపణలు వెళ్లబుచ్చాడు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అనేక దందాలలో తల దూర్చి ప్రజల అభివృద్ధిని చిన్నాభిన్నం చేస్తున్నారు. రాష్ట్ర మంత్రి హైదరాబాదులో దోచుకుంటే తన తమ్ముడైన శీను బాబు మంథని నియోజకవర్గంను దోసుకుంటున్నాడు. ప్రజల అభివృద్ధి కోసం అందలమెక్కిన ఈ నాయకులు ప్రజలను విచ్చలవిడిగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఇట్టి విషయాలను ప్రజలు గమనించి తగిన బుద్ధి చెప్తారని వేచి చూస్తున్నా%శీ%. పేద ప్రజల ఇండ్లు కూలగొట్టినప్పుడు ఏమి మాట్లాడని మంత్రి అవాక్కులు చెపాక్కులు ప్రదర్శిస్తున్నారు. అమృత టు లో మున్సిపాలిటీ అభివృద్ధి కోసం 12 కోట్ల 10 లక్షలతో నిర్మించబోతున్న వాటర్ ట్యాంకులో ముఖ్యమంత్రి చుట్టాల కన్స్ట్రక్షన్ తో నిర్మించబడుతున్నదని మంత్రి వాపోయారు .ఈ కాంట్రాక్ట్ నిర్మాణములోఎవరు అడ్డంకులు సృష్టించరాదని మంథని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, కౌన్సిలర్లకు మందలించాడు . అని పుట్ట మధు వాపోయాడు. ఒకవేల ఎవరైనా ఇబ్బందులు సృష్టిస్తే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి కలెక్టర్ ను కోరినాడు .మంథని మున్సిపాలిటీ నిర్మించబడి ఆరు సంవత్సరాలు కావస్తున్నది కాబట్టి 10 సంవత్సరాలని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడు మంత్రి మరి ఆరు సంవత్సరాలది పది సంవత్సరాలని ఇది కూడా తెలియకుండా మంత్రి తప్పుడు సమాచారము ప్రజలకు చెపుతున్నాడు . పుట్ట మధు. తెలియజేసినాడు. తన తమ్ముడైన శీను బాబు పోలీస్ ఎస్కార్డు మధ్య వివిధ ఇబ్బందుల సృష్టిస్తున్నాడని ప్రజలు నెత్తినోరు మొత్తుకున్న పట్టించుకునే నాధుడే కరువైనాడు. మరి ఏ అధికారంతో తన తమ్ముడు పోలీస్ ఎస్కార్ట్ ను ఉపయోగించుకుంటున్నాడో మంత్రి దీనికి సమాధానం చెప్పాలి. తన తమ్ముడైన శీను బాబు ప్రజలకు వివిధ మండలాలలో సెటిల్మెంట్లు భూ దందాలు ఇసుక మాఫియాలు మట్టి మాఫియాలు ఇవన్నీ ఎడతెరిపి లేకుండా జరుగుతున్న మరి మంత్రి కి తెలియడం లేదా ఇది ప్రజలు గమనించాలని పుట్ట మధు హెచ్చరిస్తున్నాడు. ఇకనుండి అయినా ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే తగిన మూల్యము చెల్లించుకోవలసి వస్తుందని టిఆర్ఎస్ పార్టీ తరపున ఖండిస్తున్నాము ఈ కార్యక్రమంలో సిగ్గం రాజేశం, మాచేటి రాజు గౌడ్ , ఆరెపల్లి కుమార్, వేల్పుల గట్టయ్య , బత్తుల సత్యనారాయణ, గర్రెపల్లి సత్యనారాయణ, తగరం శంకర్ లాల్, నైస్ ఇండియా సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా విద్యార్థిని విద్యార్థులను అభినందించిన మంత్రి శ్రీధర్ బాబు.



మంథని ( ప్రశ్న న్యూస్) 2023- 24 విద్య సంవత్సరంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి స్కూల్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ ఫెడరేషన్ ద్వారా మొట్టమొదటిసారిగా రాష్ట్రస్థాయిలో ప్రతిభను ప్రదర్శించి టోర్ ను - టెన్నిస్ పోటీలలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులను మంత్రి శ్రీధర్ బాబు అభినందించారు. క్రీడా విద్యార్థులను ఉద్దేశించి గెలుపు ఓటములు సర్వసాధారణమే అని క్రీడలు మానసిక శారీరక ఉల్లాసానికి దోహద పడతాయని. స్నేహభావం పొందుతుందని ఇంకా ఎన్నో ఘనవిజయాలు సాధించాలని పెద్దపెల్లి జిల్లాకు మీ తల్లిదండ్రులకు మీరు చదువుతున్న పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని శ్రీధర్ బాబు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా క్రీడా కార్యదర్శి కొమరోజు శ్రీనివాస్, కోచ్ బొజ్జ విజయ్, సీనియర్ క్రీడాకారుడు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ వెల్ఫేర్ గురుకుల కళాశాల( బాలురు) మంథని ప్రోగ్రామ్ లో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ కు అవమానం



మంథని (ప్రశ్న న్యూస్) మంథని రెవెన్యూ డివిజన్ పరిధిలోని 75వ వనమహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐటీ , పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు సాంఘిక సంక్షేమ గురుకుల మంథని బాలుర కళాశాలలో విద్యార్థుల కలిసి పర్యావరణ పరిరక్షణ కోసం విద్యార్థులచే మొక్కలు నాటే కార్యక్రమానికి మంత్రి వచ్చిన సందర్భంగా సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాసు ను పోలీస్ సిబ్బంది ఈ కార్యక్రమానికి అనుమతి నిరాకరించడంతో వారి మధ్యలోనే సహాయ నిరాకరణ రోడ్డు మధ్యలోనే బైఠాయించడం జరిగింది. నేను ఒక ప్రజా ప్రతి నిధిని సిబ్బందికి పలుమార్లు తెలియజేసిన ఎవరు పట్టించుకోలేదు ఈ సంఘటన ఎవరి కన్ను సన్నులలోనే ఈ ఘోర అవమానాన్ని అనుభవించి ప్రాశ్చత్తాప పడుతున్నాడు ప్రభుత్వ పరిపాలనలో ప్రజల చేత ఎన్నుకోబడిన నాయకులకు గౌరవం దక్కినట్టా? దక్కనట్ట? ఇట్టి విషయాన్ని పోలీస్ అధికారులు గానీ కాంగ్రెస్ పార్టీ నాయకులు గాని ఆలోచించి మసులుకోవాల్సిందిగా ప్రజాస్వామ్యాన్ని అప్రతిష్ట పాలు చేయడానికి ఇలాంటి సంఘటనలు దోహదపడతాయి కాబట్టి ఇలాంటి విషయాల పైన పునరాలోచన చేయాలని ప్రజాస్వామిక వాదులు కోరుతున్నారు.

# విద్యుత్ షాక్ తో బాలుడు మృతి





పోలవరం (ప్రశ్న న్యూస్) ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై పాత పోలవరం గ్రామానికి చెందిన కోవేడి ప్రసాద్ 11 సంవత్సరాల బాలుడు మృతి చెందడంతో స్థానికంగా తీవ్ర విషాదం నింపింది. ఈ ప్రమాదం పోలవరం మండలంలోని పాండురంగ స్వామి ఆలయం పరిధిలో జరిగింది. వివరాల్లోకి వెళితే ప్రభుత్వ పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న విద్యార్థి కోవేడి ప్రసాద్ పాఠశాలకు ఈరోజు రేపు సెలవు రావడంతో తోటి స్నేహితులతో ఆడుకోవడానికి పాండురంగ స్వామి ఆలయం వైపు వెళ్ళగా అప్పటికే తెగిపడిన విద్యుత్ వైర్లు తగలడంతో అక్కడికక్కడే బాలుడు మృతి చెందాడు. సమాచారం అందుకున్న తల్లిదండ్రులు,బంధువులు ఘటనా స్థలానికి చేరుకొని స్థానిక ప్రభుత్వాసుపత్రి కి తీసుకొని వెళ్లగా బాలుడు మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. బాలుడు మృతి పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# దళారులపై కఠిన చర్యలు తప్పవు ఎమ్మెల్యే బాలరాజు



పోలవరం(ప్రశ్న న్యూస్) పోలవరం ఆర్ఆర్ భూము లు నష్ట పరిహారంపై ఎమ్మెల్యే చెర్రీ బాలరాజు స్పందించారు జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడులో మంగళవారం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పోలవరం నిర్వాసితులకు ఇవ్వాల్సిన నష్టపరిహారాన్ని కొందరు దళారులు దోచుకున్నారని ఆరోపించారు వారిపై కూటమి ప్రభుత్వంలో కఠిన చర్యలు తప్పని వార్నింగ్ ఇచ్చారు దళారులను గుర్తించి చర్యలు తీసుకోవాలని ఇప్పటికే అధికారులకు సూచించామని నిరాశకులకు అండగా ఉంటామని అన్నారు

# బుట్టాయిగూడెం ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట ధర్నా



పోలవరం (ప్రశ్న న్యూస్) బుట్టాయిగూడెం తహ శ్రీ ల్దార్ కార్యాలయం ఎదుట పిడి ఎస్ యు ఆధ్వర్యంలో విద్యార్థులు సోమవారం నిరసన తెలిపారు సంక్షేమ హాస్టల్లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కారం చేయాలని నినాదాలు గోడ పెచ్చులు ఊడుతున్న బిల్లింగ్ లో విద్యార్థులను ఉంచడం మంచిది కాదని అధికారుల కు విజ్ఞప్తి చేశారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరారు

# తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో జర్నలిస్టుల పాత్ర కీలకం

## - టి.యు.డబ్ల్యూ. జే రాష్ట్ర అధ్యక్షుడు విరహాత్ అలీ



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో జర్నలిస్టుల పాత్ర కీలకమని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ ఆలీ అన్నారు.వారి సంక్షేమం కోసం ఎల్లవేళలా యూనియన్ కృషి చేస్తుందని తెలిపారు.ఈ మేరకు నూతనంగా ఎన్నికైన యూనియన్ రాష్ట్ర కార్యవర్గ అధ్యక్ష, కార్యదర్శులకు శేరిలింగంపల్లి జర్నలిస్టు నాయకులు మంగళవారం సన్మానించారు.ఈ సందర్భంగా విరాహత్ ఆలీ మాట్లాడుతూ గడచిన పదేళ్ల కాలంలో గత ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోలేదన్నారు. పలు సమస్యలపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పెడచెవిన పెట్టిందన్నారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలోని జర్నలిస్టుల ప్రధాన సమస్యలు అక్రిడిటేషన్, హెల్త్ కార్డు,ఇళ్ల స్థలాల కోసం ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. త్వరలోనే జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం గుర్తించి పరిష్కరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ఎండి సలీం పాషా, ధూపం ప్రసాద్, గున్నాల అనిల్ రెడ్డి, సాద నరేష్, శ్రీనివాస్, వరుణ్, ప్రణయ్, ఎండి యాసిన్, కుమార్ యాదవ్, మహేందర్, జయరాం తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లేబర్ సెల్ కూకట్ పల్లి నియోజకవర్గం అధ్యక్షులుగా సప్పిడి భాస్కర్ నియామకం



కూకట్ పల్లి (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ లో జరిగిన టిపీసీసీ లేబర్ సెల్ గ్రేటర్ సమావేశంలో కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ ప్రాంతానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సప్పిడి భాస్కర్ ను టిపీసీసీ లేబర్ సెల్ కూకట్ పల్లి నియోజకవర్గం అధ్యక్షులుగా నియమించారు. ఈ మేరకు మంగళవారం నియామక పత్రాన్ని టీపీసీసీ లేబర్ సెల్ ఛైర్మెన్ ఆర్.ప్రకాష్ గౌడ్ సప్పిడి భాస్కర్ కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సప్పిడి భాస్కర్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి పదవి ఇచ్చిన ఆర్. ప్రకాష్ గౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలో లేబర్ సెల్ ను మరింత బలోపేతం చేస్తూ సంఘటిత, అసంఘటిత రంగాలకు చెందిన కార్మికుల సమస్యల పరిష్కారానికై కృషి చేస్తానన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పధకాలు కార్మికులకు అందే విదంగా కృషి చేస్తానని తెలిపారు. తన నియామకాన్ని పురస్కరించుకుని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ లేబర్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ చైర్మన్ నల్ల సంజీవరెడ్డి తోపాటు గ్రేటర్ కార్యదర్శి కర్కనాగరాజు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ లేబర్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి కర్క నాగరాజు, కాంగ్రెస్ నాయకులు శ్రీధర్, కూకట్ పల్లి యూత్ కాంగ్రెస్ నాయకులు, సప్పిడి వినీత్, అఖిలేష్, వీరేష్,కర్క మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్



కూకట్ పల్లి (ప్రశ్న న్యూస్)కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని తహసీల్దార్ కార్యాలయంలో కూకట్ పల్లి మ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎంఆర్వోతో కలిసి కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ కార్పొరేటర్లు స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు అధికారులు పాల్గొన్నారు

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డి ఎం హెచ్ ఓ



వాజేడు (ప్రశ్న న్యూస్ )వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ములుగు జిల్లా వైద్యాధికారి డిఎంహెచ్ అల్లం అప్పయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా అటెండెన్స్ ఓపి స్టాక్ రిజిస్టర్ల ను రికార్డులను పరిశీలించారు. అంతేకాకుండా గ్రామ గ్రామానికి నిర్వహించే మలేరియా డెంగ్యూ సర్వేలపై ఆరా తీశారు. పల్లెల్లో దోమలను నిరోధించడానికి పలు సూచనలు చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ మహేందర్ ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ జ్ఞానస వైద్య సిబ్బంది హాజరైనారు.

# ప్రగతినగర్‌లో బెస్ట్ విజన్ ఐ హాస్పిటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రగతినగర్ - మియాపూర్ రహదారిలోని ఏఎస్ఆర్ హైట్స్ నందు డాక్టర్ సాహిత్య తాటినేని, డాక్టర్ దివ్య రెడ్డి, డాక్టర్ చారుల్ సింగ్‌ల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "బెస్ట్ విజన్ ఐ హాస్పిటల్" 2వ బ్రాంచ్‌ను




మంగళవారం ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, నిజాంపేట్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ యాదవ్, స్థానిక డివిజన్ కార్పొరేటర్ చిట్ల దివాకర్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాట్లాడుతూ మన జీవితాలలో అన్నిటికంటే ముఖ్యమైనది కళ్ళు అని, అందుకే సర్వేంద్రియానం నయనం ప్రధానం అంటారన్నారు. అలాంటి కళ్ళకు ఇబ్బంది వస్తే మంచి చికిత్స అందిస్తూ ఇప్పటికే 5000 శస్త్ర చికిత్సలతో అత్యుత్తమ సేవలు అందిస్తున్న "బెస్ట్ విజన్ ఐ హాస్పిటల్" మరింత మందికి సేవలందిస్తుందని భావిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మేయర్ కొలన్ నీలా గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ డాక్టర్లు దివ్య రెడ్డి, సాహిత్య, చారుల్ సింగ్ ఇతర వైద్య సిబ్బందికి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. అధునాతన పరికరాలతో విజయవంతంగా కంటి వైద్యం నిర్వహించి ఎంతో పేరుగాంచిన బెస్ట్ విజన్ ఐ హాస్పిటల్ వారికి మరోసారి అభినందనలు తెలిపి భవిష్యత్తులో ఇంకా చాలా బ్రాంచ్‌లు నిర్మించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసీ బీఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్ బాలాజీ నాయక్, కో-అప్షన్ సభ్యులు సతీష్, మల్‌రెడ్డి రాంరెడ్డి, మహిళా అధ్యక్షురాలు అర్పిత ప్రకాష్, భవాని, నాయకులు సాంబశివారెడ్డి, శ్రీకర్ గుప్తా, వైఎస్ఆర్, స్టాలిన్ రెడ్డి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నిజాంపేట్ అధ్యక్షుడిగా బిక్షపతి యాదవ్ నియామకం



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) భారతీయ జనతా పార్టీని బలోపేతం చేసే కార్యక్రమంలో భాగంగా మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ శాఖ అధ్యక్షుడిగా బిక్షపతి యాదవ్ నియమిస్తూ నియామక పత్రాన్ని షాపూర్ నగర్‌లోని పార్టీ కార్యాలయంలో జిల్లా కన్వీనర్ డాక్టర్ మల్లారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ శేఖర్ యాదవ్‌లు కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాంపేట్‌లో పార్టీని మరింత బలోపేతం చేయడానికి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిపై పోరాడుతూ అందరిని కలుపుకుని పార్టీ నిర్మాణం చేయాలని సూచించారు. ఈ నియామకపు పత్రాన్ని అందుకున్న బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ పెద్దలకు అదేవిధంగా తన పేరును సిఫారసు చేసి ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గానీ ఎన్నిక కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి, భారతీయ జనతా పార్టీ పెద్దలకు, నాయకులకు, కార్యకర్తలకు, మిత్రులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి విఘ్నేష్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసి నాగరాజు, బీజేపీ సీనియర్ నాయకులు వేషాల ధనంజయ, సుబ్బారావు, రచ్చ చక్రధర్, పద్మ ప్రసాద్, రవి యాదవ్, సచిన్, బాబు చౌదరి ఇతర నాయకులు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్లో నేతల మాటల తూటాల్లా పేల్తున్నాయ్







కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో రెండు జాతీయ పార్టీలకు చెందిన నేతలు మాటలు ఒకరిపై మరొకరు విమర్శలకు దారితీసింది. సికింద్రాబాద్ కంటోన్మెంట్ కాంగ్రెస్ నాయకులు కంటోన్మెంట్ సివిలియన్ నామినేటెడ్ సభ్యుడు జె. రామకృష్ణ పై చేసిన విమర్శలను బిజెపి మహంకాళి జిల్లా అధికార ప్రతినిధి బిఎన్ శ్రీనివాస్ తిప్పికొట్టారు. టిపిసిసి సెక్రెటరీ ఆయూబ్ ఖాన్, కాంగ్రెస్ మైనారిటీ నాయకుడు జమీల్ లు ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని, కేంద్ర ప్రభుత్వంపై రామకృష్ణపై అనవసర వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మల్కాజిగిరి ఎంపీగా రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండి కంటోన్మెంట్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంలో విఫలమయ్యారని రామకృష్ణ చేసిన వ్యాఖ్యలను సమర్ధించారు బి.ఎన్.శ్రీనివాస్. గత తొమ్మిది సంవత్సరాలుగా కంటోన్మెంట్ అభివృద్ధి కుంటూ పడకుండా రామకృష్ణ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి కాంగ్రెస్ నాయకులు వొర్వకుండా,అదిగాక మూసిన కళ్ళు తెరుచుకోవాలని సూచించారు.కంటోన్మెంట్ ప్రాంతానికి మేయర్ లాంటి హోదాలో ఉన్న రామకృష్ణను పట్టుకుని నోటికొచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. కంటోన్మెంట్ నియోజకవర్గానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసింది ఏమీ లేదని దుయ్యబట్టారు.ఐదు సంవత్సరాలు మల్కాజ్గిరి ఎంపీగా ఉండి కంటోన్మెంట్ విషయంలో రేవంత్ రెడ్డి ఏం చేశారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. టి పి టి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన డబ్బులను కూడా విడుదల చేయని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము భూకబ్జాలు చేశామని ఆరోపిస్తున్న కాంగ్రెస్ నాయకులకు దీటుగా సమాధానం ఇస్తూ భూకబ్జాలు పాల్పడినట్లు నిరూపిస్తే మూకుమ్మడి రాజీనామాలతో పాటు రాజకీయ సన్యాసానికి కూడా సిద్ధమని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి బి.ఎన్.శ్రీనివాస్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ బిజెపి సీనియర్ నాయకులు, విజయ్ ఆనంద్ కంటోన్మెంట్ కన్వీనర్, సతీష్ జూయింట్ కన్వీనర్, ప్రశాంత్ బిజెపి వార్డు:7 అధ్యక్షుడు, శ్రీధర్ రెడ్డిజనరల్ సెక్రటరీ, శంకర్ వార్డు:1అధ్యక్షుడు, అశోక్ వార్డు:2 అధ్యక్షుడు, అరుణ్ వార్డు:3 అధ్యక్షుడు, రాజ్ మల్లేష్ వార్డు:4 అధ్యక్షుడు, విజయ్ యాదవ్ వార్డు:5 అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

**టి పిసిసి ఆయూబ్ ఖాన్ :**

బిజెపి మహంకాళి జిల్లా అధికార ప్రతినిధి బిఎన్ శ్రీనివాస్ వయసుకు తగిన మాటలు మాట్లాడాలని టీపీసీసీ సెక్రెటరీ అయూబ్ ఖాన్ అన్నారు.తన రాజకీయ జీవితం గురించి మాట్లాడే అర్హత బి ఎన్ శ్రీనివాస్ కు లేదని విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు.కంటోన్మెంట్ ప్రాంతంలో కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప బిజెపి చేసింది శూన్యమని అన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో పావుల వడ్డీతో ఋణాలు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది.రాజకీయంగా అనవసర విమర్శలకు తావివ్వకుండా కాంగ్రెస్ తరపున మేమేం చేసాము బిజెపి నుండి మీరేం చేశారు ప్రజలకు వివరిస్తే ఎవరేంటనేది అర్థమవుతుందని అన్నారు. కంటోన్మెంట్ గురించి ఆయూబ్ ఖాన్ తెలుసుకుని మాట్లాడాలని బిఎన్ శ్రీనివాస్ మాట్లాడడం సరికాదని, ఆయూబ్ ఖాన్ పుట్టు పూర్వోత్తరాలు తాతల కాలం నుండి కంటోన్మెంట్ లోనే పుట్టి పెరిగాము, అదిగాక ఇక్కడే మా పూర్వీకుల సమాధులు ఉన్నాయి అవసరమైతే ఎంక్వైరీ చేసుకో మిస్టర్ బి.ఎన్.అంటూ వారి చరిత్ర గుర్తు చేశారు. తామంతా స్థానికుల మేనని 40 కుటుంబాలు కారా?నాలోనే నివాసం ఉంటున్నట్లు తెలిపారు. కంటోన్మెంట్ లోనే రాజకీయా అరంగ్రేటం జరిగిందని అప్పటినుండి ఇప్పటివరకు కాంగ్రెస్తోనే కొనసాగుతున్నామని అన్నారు.మల్కాజగిరి ఎంపీగా రేవంత్ రెడ్డి ఉన్నప్పుడు జాతీయ విపత్తుల నేపథ్యంలో (కరోనా సమయంలో)బొల్లారం ఆసుపత్రిలో ఆక్సిజన్ కేంద్రం (ప్లాంట్) కోసం నిధులు ఇవ్వడంతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారని గుర్తు చేశారు.కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి గతంలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడుగా ఉన్న బండి సంజయ్ సర్వీస్ చార్జీలు తీసుకొస్తామని కంటోన్మెంట్ కూడళ్లలో ప్రగల్ బాలు పలికారని వారి మాటలు వరకే ఉన్నాయి కానీ పనులు గడపలు దాటలేదని అన్నారు. కంటోన్మెంట్ ప్రాంతానికి వచ్చే ప్రయాణికులు ప్రజల సౌకర్యార్థం రెండు ఎలివేటెడ్ కారిడార్లను జూబ్లీ బస్ స్టేషన్ నుండి హకీంపేట్ వరకు (రాజీవ్ రహదారి) మరో రహదారి నాగ్ పూర్ రహదారి పేరడైజ్ నుండి కొంపల్లి వరకు శంకుస్థాపన చేసి దీర్ఘకాలిక ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టారని ఈ అభివృద్ధి కార్యక్రమాలు బిజెపి నాయకుల కళ్ళకు కనబడడం లేదా లేక కళ్ళున్న కబోదుల్లాగా వ్యవహరిస్తున్నారా అని ప్రశ్నించారు. అదిగాక ముఖ్యంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో పేరుకు పోయిన రక్షణ శాఖ సర్వీస్ చార్జీలు విషయంలో ఇటీవల తెలంగాణ రాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణను తమ మైనారిటీ బృందంతో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కలిసి కంటోన్మెంట్ లో ఉన్న సమస్యలపై వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. అందులో ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన సర్వీస్ ఛార్జీలు 900 కోట్ల రూపాయలు బకాయిలు వచ్చే విధంగా చూడాలని గవర్నర్కు విన్నవించగా వెంటనే ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశంకు రిపోర్టు సిద్ధం చేయాలని కూడా చెప్పినట్లు ఆయన విలేకరులతో పంచుకున్నారు.మరొ విషయం ఏమిటంటే(స్థానిక ఎన్నికల్లో) ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేసి ఎన్నికైన వారిని మాత్రమే ప్రభుత్వం మేయర్ గా ప్రకటిస్తుంది.అంతేగాని సికింద్రాబాద్ కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యులు మేయర్ తో సమానం కాదు! అదిగాక సికింద్రాబాద్ కంటోన్మెంట్ యాక్ట్ ప్రకారం సెక్షన్:13 (ఏ) సబ్ క్లాస్ బీ అండ్ 3 ప్రకారం సోషల్ వర్కర్ మాత్రమే, సివిల్ మెంబర్ విధి విధానాలు: బోర్డు పరిధిలో ఉన్న ఎనిమిది వార్డుల్లో మౌళిక సదుపాయాల కల్పనలో ప్రజలు ఇబ్బందులు పడుతే సంబంధింత అధికారులకు విషయం తెలియజేయాలి.ఇది కంటోన్మెంట్ బోర్డు చట్టం.అంతేగానీ పరిమితిని దాటి వ్యవహరిస్తున్న వారికి భవిష్యత్తులో ప్రజలే బుద్ధి చెబుతారని టి పిసిసి ఆయూబ్ ఖాన్ పేర్కొన్నారు.జమీల్ వివరణ: బిజెపి నాయకులు వార్నింగ్ లతో వాస్తవాలు సమాధి చేయలేరు.
ఏ మాత్రమైనా చిత్తశుద్ధి ఉంటే నిజాలు మాట్లాడుకుందాం.
డిఎన్ఏ గురించి వివరణ కావాలంటే తమ కార్యాలయానికి వస్తే అన్ని వివరిస్తానన్నారు.నగర మేయర్ కి సామాజిక కార్యకర్త కి తేడా లేకుండా మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారు.
కంటోన్మెంట్ యాక్ట్ ప్రకారం 13 సంవత్సరం పాటు నామినేటెడ్ సభ్యులు కొనసాగాలే తప్ప ప్రతి ఏటా ఏ చట్టం ప్రకారం రక్షణ శాఖ అధికారులు పొడిగిస్తున్నారో ప్రజలకు తెలుపాలని డిమాండ్ చేశారు.నామినేటెడ్ సభ్యులు భూకబ్జా చేశారన్న విషయం విదితమే, కానీ ఎక్కడ అన్న విషయం మేము చెప్పలేదు కానీ(ధనలక్ష్మి కాలనీ)బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి బి.ఎన్.శ్రీనివాస్ పేర్కొన్నారు.
అలాగే వీలైతే అందరూ కలిసి
బోర్డు పరిధిలో ఉన్న ప్రజలకు సేవలు అందించాలి అంతే గానీ నిజాలు చేప్పే వారి పై బురద జల్లడం సరికాదని జమీల్ పేర్కొన్నారు.....

# జర్నలిస్టులకు ట్రేడ్ యూనియన్‌లపై అవగాహన అవసరం

**- టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ**

**- మీడియా అకాడమీ ఆధ్వర్యంలో సమస్యలపైలోతైన అధ్యయనం త్వరలో ఆరోగ్య కార్డులు**





కూకట్ పల్లి (ప్రశ్న న్యూస్) విలేకరులు తమ పాత్రికేయులు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవడమే కాకుండా ట్రేడ్ యూనియన్ విధి విధానాలపై అవగాహన కల్పించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం టీయూడబ్ల్యూజే.రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ సూచించారు. మంగళవారం యూనియన్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా శాఖ మరియు కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ ల నేతృత్వంలో శేషాద్రి నగర్ కమ్యూనిటీ హాల్ లో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ మేడ్చల్ మల్కాజిగిరి అధ్యక్షులు గడ్డమీది బాలరాజు అధ్యక్షతన జరిగిన సమావేశం లో టీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ లో గ్రేటర్ హైదరాబాద్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న బాద్యులను జర్నలిస్టులు సత్కరించారు. రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన విరాహత్ అలీని గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. గడిచిన పదేళ్ల కాలంలో విలేకరుల సమస్యల పరిష్కారానికి నోచుకోక అనేక ఇబ్బందుల పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో జర్నలిస్టుల గొంతుకగా పోరాటం చేస్తున్న కె.శ్రీనివాస్ రెడ్డికి ప్రస్తుత ప్రభుత్వం తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ పదవిని అప్పగించడం ద్వారా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం చేసిందన్నారు. మీడియా అకాడమీ ఆధ్వర్యంలో మునుపెన్నడూ లేని విధంగా సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో విలేకరుల సమస్యలపై తరచుగా సమావేశాలు, చర్చలు జరుగుతున్నాయన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల జర్నలిస్టులు ఆరోగ్య పథకాన్ని కోల్పోవడంతో, సరైన వైద్య సదుపాయాలు అందక పలువురు విలేకరులు ప్రాణాలను కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టుల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యతనిస్తూ త్వరలోనే హెల్త్ కార్డులను అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అర్హుడైన ప్రతి విలేఖరికి అక్రిడిటేషన్ అందాల్సిన అవసరం ఉందని, అయితే మార్కెట్లో విచ్చలవిడిగా ఎవరికి పడితేవారికి అక్రిడిటేషన్లు దొరకడం విచారకరమన్నారు. నికార్సైన జర్నలిస్టులు మార్కెట్లో అంగడి సరుకుగా మారిన అక్రిడిటేషన్లను అడ్డుకోవాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేశారు. అర్హులైన జర్నలిస్టులందరికీ మండల జిల్లా కేంద్రాలుగా పరిగణలోకి తీసుకుంటూ ఇళ్ల స్థలాలను మంజూరు చేసే విధంగా యూనియన్ కృషి చేస్తుందని స్పష్టం చేశారు. గతంలో ఓ సంఘం ప్రభుత్వం తమ జేబులో ఉందని చెప్పుకుంటూనే జర్నలిస్టులను మోసం చేసిందని ఆరోపించారు. ప్రభుత్వ పెద్దలు బహిరంగంగా ఎలాంటి ప్రకటనలు చేయనప్పటికీ పాలాభిషేకాలు చేస్తూ లేనిపోని భ్రమలను కల్పించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘాలతో జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు.

**- టియుడబ్ల్యూజె నూతన కమిటీ కి సన్మానం**

టీయూడబ్ల్యూజే నూతన రాష్ట్ర కమిటీ లో గ్రేట్ హైదరాబాద్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న జర్నలిస్టు నాయకులను ఈ సందర్భంగా సన్మానించారు. కోశాధికారిగా ఎన్నికైన మోతే వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, అయితే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేష్, గౌస్ మొయినుద్దీన్, అనిల్, చిన్న పత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్ బాబా, ప్రధాన కార్యదర్శి అశోక్, హెచ్ యు జే అధ్యక్షులు శిగ శంకర్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మల్కయ్య, మామిడాల రవీందర్ రెడ్డి, సలీం పాషా, తొట్ల పరమేష్, మల్లారెడ్డి, భాస్కర్ రెడ్డి లను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు అధ్యక్షత వహించిన సమావేశంలో జిల్లా కార్యదర్శి వెంకట్రాంరెడ్డి, కూకట్పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఎండి కరీం, రంజిత్, జిల్లా కార్యవర్గ సభ్యులు, కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీం పొడిగింపు

## జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్



నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) రాష్ట్ర ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీం పథకాన్ని 2024-25 ఆర్థిక సంవత్సరానికి పొడిగిస్తూ 12.07.2024న జీవో యం.యస్ నెం. 82 ను జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు.వర్కింగ్ జర్నలిస్టుల హెల్త్ స్కీం డబ్ల్యూ జే హెచ్ ఎస్ పొడిగింపునకు సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రతిపాదనలు పంపించగా ప్రభుత్వం ఆమోదం తెలిపిందని వివరించారు. జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ ద్వారా జర్నలిస్టులు, వారిపై ఆధారపడ్డ కుటుంబ సభ్యులకు ఏదైనా అనుకోని అనారోగ్యం సంభవించిన ప్రతిసారి రూ. 2 లక్షల వరకు విలువ చేసే వైద్యసేవలు అందుతాయని, ఇలా సంవత్సర కాలంలో ఎన్నిసార్లైనా పరిమితులు లేకుండా ఈ సదుపాయాన్ని అందిస్తారని తెలిపారు. వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ ద్వారా జర్నలిస్టులు ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ (%జుస్టూ%) తరహాలో వైద్య సేవలు పొందవచ్చన్నారు. వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ ద్వారా పొందే వైద్యసేవల విషయంలో ఎలాంటి ఆదాయ పరిమితులు లేవని, అదే విధంగా నిర్దేశిత చికిత్సలకు సంబంధించి ఉచిత ఓపీ సేవలు పొందవచ్చని వివరించారు.ఈ పథకానికి డా. నందమూరి తారకరామారావు వైద్య సేవ ట్రస్ట్ ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీగా అదే విధంగా సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తాయని పేర్కొన్నారు. అక్రిడిటేషన్ పొందిన జర్నలిస్టులందరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.

ప్రజాప్రశ్న

హైదరాబాద్, బుధవారం 17, జులై 2024

# పాస్ బుక్కే ఆధారం

అమలు చేస్తామని ఎన్నికల హామీల్లో భాగంగా ప్రకటించారు. రేషన్ కార్డుల ఆధారంగా డేటా బేస్ ను రెడీ చేశారు. కుటుంబాల ప్రాతిపతిక తీసుకున్నారు. 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 13 వరకూ పంట రుణాలు తీసుకున్నవారికి రూ.2 లక్షల రుణమాఫీ వర్తిస్తుంద%ట%. రుణమాఫీపై రైతులకు ఉన్న అనుమానాలను పరిష్కరించాలని అధికారులను ఇప్పటికే ఆదేశించారు.

### ఇప్పటికే బ్యాంకర్ల వద్ద నుంచి అందిన రుణఖాతాల సమాచారం

ఆగస్టు 15లోగా అర్హులైన ప్రతి ఒక్కరికి రూ.2లక్షల వరకు మాఫీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటి నుండి బ్యాంకర్ల వద్ద నుంచి సమాచారం తీసుకునే ప్రయత్నంలో వ్యవసాయశాఖ ఉంది. బ్యాంకర్లు ఇచ్చిన నివేదికల ఆధారంగా రుణమాఫీ చేస్తున్నారు. మార్గదర్శకాలలో కొంత గందరగోళం ఉండడంతో రుణమాఫీ అర్హుల జాబితాలో తమ పేరు ఉంటుందా లేదా అన్న ఆలోచనలో రైతులు ఉన్నారు. కటాఫ్ తేదీ ప్రకారం కొంత మంది రైతులు రుణాలు తీసుకొని తిరిగి చెల్లించారు . వారు కొత్త రుణాలు తీసుకోకపోతే రుణమాఫీ వర్తిస్తుందా లేదా అన్న సందేహాలతో రైత్నులు ఉన్నారు. వారందరికీ క్లారిటీ ఇవ్వాలని రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

### ఆగస్టు పదిహేను లోపు మరో రూ. లక్ష

ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రక్రియ మొదలైంది. భూమి ఉన్న ప్రతి రైతు కుటుంబానికీ రూ.2లక్షల వరకు పంట రుణమాఫీ వర్తించనుంది. ఈ పథకాన్ని స్వల్పకాలిక పంట రుణాలకు వర్తింపజేస్తారు. 2018 డిసెంబరు 12వ తేదీ లేదా ఆ తర్వాత మంజూరైన, రెన్యూవల్ అయిన రుణాలకు, 2023 సంవత్సరం డిసెంబరు 9వ తేదీ నాటికి బకాయి ఉన్న పంట రుణాలకు ఈ పథకాన్ని అమలు చేస్తారు. పౌరసరఫరాల శాఖ జారీ చేసిన ఆహారభద్రత కార్డును ప్రమాణికంగా తీసుకుంటున్నారు. కుటుంం ప్రాతిపదికన తీసుకుంటున్నందున ఈ షరతులు పెట్టారు.

# నెలరోజుల్లోగా రేషన్ కార్డులు ఇవ్వండి

దురదృష్టకరమని వ్యాఖ్యానించింది. నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ (జాతీయ ఆహార భద్రత చట్టం) కింద కోటాతో సంబంధం లేకుండా ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి వలస వెళ్లిన కార్మికులకు ఆయా రాష్ట్రాలు రేషన్ అందించాలంటూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు గతంలోనే విచారణ జరిపింది. ఈ క్రమంలోనే ఈ-శ్రమ్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకున్న దాదాపు 8 కోట్ల మంది వలస కార్మికులకు రేషన్ కార్డులు జారీ చేయాలని దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సుప్రీంకోర్టు గతంలోనే ఆదేశాలు జారీ చేసింది. అయినప్పటికీ ఇప్పటికీ దేశంలోని చాలా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు వెరిఫికేషన్ పూర్తి చేయకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇప్పటివరకు తెలంగాణ, బిహార్ రాష్ట్రాలు మాత్రమే వలస కార్మికుల రేషన్ కార్డుల జారీ కోసం 100 శాతం వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేశాయి. ఈ పిటిషన్‌పై విచారణ సందర్భంగా రాష్ట్రాలు పెండింగ్‌లో ఉంచిన విషయాన్ని సీనియర్ అడ్వొకేట్ ప్రశాంత్ భూషణ్ సుప్రీంకోర్టు దృష్టికి తీసుకువచ్చారు. అంతేకాకుండా కొన్ని రాష్ట్రాల్లో రేషన్ కార్డులు జారీ అయినప్పటికీ వలస కార్మికులకు రేషన్ సరుకులు అందించడం లేదని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అదనపు రేషన్ రావట్లేదని ఆయా రాష్ట్రాలు చెబుతున్నాయని చెప్పడంతో దీనిపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. వలస కార్మికుల రేషన్ కార్డుల వెరిఫికేషన్ ప్రక్రియ ఆలస్యం చేయడం చాలా దురదృష్టకరమైన విషయమని వారికి రేషన్ ఇవ్వాలని పేర్కొంది. తాము ఆదేశాలు జారీ చేసి 4 నెలలు పూర్తయినా వెరిఫికేషన్ ప్రక్రియను ఎందుకు పూర్తి చేయలేదని నిలదీసింది. పైగా ఇప్పుడు మరో 2 నెలలు గడువు కావాలని అడుగుతున్నారని దానికి అంగీకరించేది లేదని తేల్చి చెప్పింది. 4 వారాల్లోగా అన్ని రాష్ట్రాలు వలస కార్మికుల వెరిఫికేషన్‌ను పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఒకవేళ రాష్ట్రాలు ఈ వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయలేకపోతే ఆయా రాష్ట్రాల కార్యదర్శులకు సమన్లు జారీ చేస్తామని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. దీనిపై తదుపరి విచారణను ఆగస్టు 27వ తేదీకి వాయిదా వేసింది.

# ఎవరి శాఖల పని వాళ్లు చేయండి

మంత్రులు ఎవరి శాఖలు వాళ్లు చూసుకోవాలని ఇతరుల శాఖల్లో జోక్యం చేసుకోవద్దని స్పష్టం చేశారు. నిత్యం ప్రజల్లో ఉండేలా చూసుకోండి. వారి సమస్యలపై వెంటనే స్పందించాలని స్పష్టం చేశారు. గత ప్రభుత్వానికి ఇప్పటి ప్రభుత్వానికి ప్రజలు తేడా గుర్తించాలన్నారు.

### వైసీపీ ప్రభుత్వానికి మన ప్రభుత్వానికి తేడా కనిపించాలి

కళ్లు నెత్తికెక్కితే చర్యలు తప్పవని మంత్రులతో చంద్రబాబు ఘాటుగా వ్యాఖ్యానించారు. ఫ్రీ బస్ పథకంపై సంబంధిత మంత్రి అధికారిక ప్రకటన చేయకుండా మరో మంత్రి అనగాని సత్యప్రసాద్ ట్వీట్ చేయడం గురించి చంద్రబాబు ప్రస్తావించారు. రాంప్రసాద్ డిపార్టమెంట్ ఇష్యూపై నీవెందుకు స్పందించావంటూ క్లాస్ పీకారు. చంద్రబాబు క్లాస్‌తో ట్వీట్ డిలీట్ చేశారు అనగాని సత్యప్రసాద్య. ఉచిత ఇసుక విషయంలో కూడా ఎవరూ కలుగచేసుకోవద్దని ఆదేశించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు జోక్యం చేసుకోవద్దని స్పష్టం చేశారు. పారదర్శకంగా, ప్రభుత్వ ప్రతిష్టను పెంచేలా వ్యవహరించాలని మంత్రులకు సూచించారు.

### ఇసుక విషయంలో ఎవరూ జోక్యం చేసుకోవద్దు

అక్టోబర్ తర్వాత ఇసుక రీచులన్నీ అందుబాటులోకి వస్తాయని నదుల్లో పూడిక,బోట్ సొసైటీల ద్వారా 80లక్షల టన్నుల ఇసుక వస్తుందన్నారు. కొత్త మంత్రులు త్వరితగతిన తమ శాఖలపై అవగాహనా పెంచుకోవాలని చంద్రబాబు సూచించారు. ఈ నెల 22 నుంచి ఐదు రోజులపాటు అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో మంత్రులు తమ శాఖలపై పట్టు పెంచుకోవాలన్నారు. ప్రతి నెలా తమ శాఖలపై రివ్యూ చేసి వాస్తవ పరిస్థితులను ప్రజలకు వివరించాలన్నారు.

### సబ్జెక్ట్ పై ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలి

కాకినాడలో ద్వారంపూడి కుటుంబం బియ్యం అక్రమాలను మంత్రులు చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. తండ్రి పౌర సరఫరాల కార్పొరేషన్ చైర్మన్, కొడుకు ఎమ్మెల్యే, మరో కుమారుడు రైస్ మిల్లర్ల అసోసియేషన్ చైర్మన్ ఇలా ముగ్గురూ కలిసి బియ్యం రీసైక్లింగ్ చేసి బియ్యం స్మగ్లింగ్ చేశారని దీనిపై సమగ్ర దర్యాప్తు చేయాల్సి ఉందన్నారు. ఏం చేద్దాం అనే దానిపై విధి విధానాలతో వచ్చే కేబినెట్ భేటీకి రావాలని చంద్రబాబు సూచించారు. సీనియర్ మంత్రులు కూడా కొత్త విషయాలు నేర్చుకోవాలని కొత్త వాళ్ళు మంత్రివర్గంలో చాలా మంది ఉన్నారన్నారు. సబ్జెక్ట్ పై ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలని సూచించారు. ప్రజలు ఎన్నో ఆశలతో ఉన్నారు, అందుకు తగ్గట్టు మనం పనిచేయాలని సూచించారు.

# మారని జేఎన్టీయూ తీరు

అయితే, వారం రోజులు గడవకముందే ఇలాంటి ఘటన చోటు చేసుకోవడం పట్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంగారెడ్డి జిల్లా చౌటకూరు మండలంలోని సుల్తాన్‌పూర్ జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కాలేజీలో వారం రోజుల క్రితం ఓ జుగుప్సాకరమైన వీడియో ఒకటి వెలుగు చూసిన సంగతి తెలిసిందే. విద్యార్థులకు వడ్డించే అల్పాహారంలోని చట్నీలో ఓ ఎలుక ఈత కొడుతున్న వీడియో సంచలనం అయింది. ఈ వ్యవహారాన్ని కొందరు విద్యార్థులు ఫోన్‌లో వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టడంతో వైరల్ అయింది. ఈ ఘటన చాలావరకూ వెళ్లింది. రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్పందించి ఏకంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ మాధురితో ఫోన్లో మాట్లాడారు. ఆర్డీవో పాండు, ఫుడ్ సేఫ్టీ అధికారులు, జేఎన్టీయూ రిజిస్ట్రార్ వెంకటేశ్వర్లు తదితర అధికారులను అప్రమత్తం చేసి కాలేజీని పరిశీలించారు. క్యాంటిన్ లోని వంట గది, చుట్టుపక్కల పరిసరాలు, డైనింగ్ హాల్, వంటగది సామగ్రి తదితర అన్నింటని తనిఖీలు చేశారు. కాలేజీలోని ఉద్యోగులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. పైగా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ హాస్టళ్లలో తనిఖీలు చేయించాలని మంత్రి ఆదేశించారు. అయినప్పటికీ ప్రధాన కేంద్రం అయిన కూకట్ పల్లి జేఎన్టీయూ హాస్టల్‌లో పిల్లి వంటపాత్రల్లోని భోజనం తింటున్న తీరు నివ్వెరపరుస్తోంది. జేఎన్టీయూ ప్రధాన కేంద్రంలోనే పరిస్థితి ఇలా ఉంటే మిగతా చోట్ల పరిస్థితి ఎలా ఉంటుందో అని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు.

# తెలంగాణలో రేషన్ కార్డు లేకుండానే ఆరోగ్యశ్రీ సేవలు

ఆ దిశగా విధి విధానాలు రూపొందించాలని సూచించారు రేవంత్ రెడ్డి. రేషన్ కార్డుకు, ఆరోగ్యశ్రీ కార్డుకు లింకు పెట్టొద్దన్నారు. తెలంగాణలో అందరికీ ఆరోగ్యశ్రీ కార్డులను అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో ప్రతీ ఒక్కరికీ డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ సిద్ధం చేయాలని... ఆర్ఎంపీ, పీఎంపీలకు ట్రైనింగ్ ఇచ్చి సర్టిఫికెట్ ఇవ్వాలని కూడా సూచించారు. దీనిపై అధ్యయనం చేసి కొత్త జీవో విడుదల చేయాలన్నారు. ఆర్ఎంపీ, పీఎంపీలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగించేలా చర్యలు చేపట్టాలన్నారు సీఎం. రూరల్ ఏరియాలో పనిచేసే వైద్యులకు పారితోషకం ఎక్కువ అందించి ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలని కూడా చెప్పుకొచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రతీ బెడ్‌కు ఒక సీరియల్ నెంబర్ ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. గిరిజన ప్రాంతాల్లో సరైన వైద్య సదుపాయం అందేలా కలెక్టర్లు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి ఆదేశించారు. హాస్పిటల్స్ మెయింటెనెన్స్ కోసం ప్రత్యేక వ్యవస్థ ఉండేలా చూడాలన్నారు.

# ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు

శాఖకు రెండు వేలకోట్ల రుణానికి ప్రభుత్వం నుంచి గ్యారెంటీ ఇచ్చే అంశాలకు ఏపీ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అలాగే రైతుల నుంచి ధాన్యం కొనుగోలు కోసం వ్యవసాయ, సహకార కార్పొరేషన్ రుణం తీసుకునేందుకు ప్రభుత్వం అంగీకరించింది. ఎన్సీడీసీ నుంచి 3,200 కోట్లు రుణం తీసుకునేందుకు ప్రభుత్వం నుంచి గ్యారంటీ ఇచ్చే ప్రతిపాదనలకు మంత్రివర్గ భేటీలో ఆమోదముద్ర వేశారు. మరోవైపు జులై 22వ తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెలరోజులు పూర్తైన నేపథ్యంలో.. నెలరోజుల పనితీరుపైనా మంత్రివర్గ సమావేశంలో చర్చించారు. ఇక కేబినెట్ భేటీ ముగిశాక.. సీఎం చంద్రబాబు రాజకీయ అంశాలపై మంత్రులతో చర్చించారు. ఈ సందర్భంగానే ఉచిత ఇసుక విధానం గురించి చర్చ జరిగినట్లు సమాచారం. ఏపీ ప్రభుత్వం ఇటీవలే నూతన ఇసుక విధానాన్ని ప్రారంభించింది. లోడింగ్, ట్రాన్స్ పోర్ట్ వంటి ఛార్జీలు మాత్రమే తీసుకుంటూ ఉచితంగా ఇసుకను అందిస్తోంది. అయితే నూతన ఇసుక పాలసీలో జోక్యం చేసుకుని చెడ్డపేరు తెచ్చుకోవద్దంటూ మంత్రులకు చంద్రబాబు సూచించారు.మంత్రులు, ఎమ్మెల్యేలు ఉచిత ఇసుక విషయంలో జోక్యం చేసుకోవద్దని కేబినెట్ భేటీ అనంతరం వారికి స్పష్టం చేశారు. అక్టోబర్ తర్వాత ఇసుక రీచ్‌లన్నీ అందుబాటులోకి వస్తాయన్న సీఎం చంద్రబాబు నాయుడు, బోట్ సొసైటీలకు కూడా అనుమతి ఇస్తున్నట్లు చెప్పారు. మరోవైపు రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉందనే విషయాన్ని గ్రహించి మంత్రులు పనిచేయాలని చంద్రబాబు వారికి దిశానిర్దేశం చేశారు. మంత్రులకు కేటాయించిన శాఖల మీద ప్రతి నెలా సమీక్షలు చేయాలని ఎప్పటికప్పుడు తమ శాఖల పరిస్థితిని ప్రజలకు తెలియజేయాలని మంత్రులకు సూచించారు. మరోవైపు పంటల బీమా పథకంపైనా చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. గత వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రీమియం కట్టకుండా రైతులను మోసం చేసిందన్న చంద్రబాబు ఈసారి అలాంటి తప్పులు లేకుండా చూడాలని మంత్రులకు సూచించారు. ఇందుకోసం ముగ్గురు మంత్రులతో పంటలబీమా పథకం అమలుపై కమిటీ వేస్తున్నట్లు చంద్రబాబు చెప్పారు. ఈ సందర్భంగానే ఢిల్లీ పర్యటన గురించి కూడా చంద్రబాబు ప్రస్తావించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం తాను ఢిల్లీ వెళ్తున్నట్లు చంద్రబాబు మంత్రుల వద్ద వ్యాఖ్యానించారు.

# కవితకు అస్వస్థత

సూచించినట్టుగానే ఇంటి నుంచే మెడిసిన్ అందిస్తున్నారు. మధ్య మధ్యలో జైలులో వైద్యులతో చికిత్స అందిస్తున్నారు. కాగా ఉన్నట్టుండి అస్వస్థతకు గురికావటంతో కవితను జైలు అధికారులు వెంటనే ఆస్పత్రికి తరలించారు. అయితే కవిత ఆరోగ్యం నిలకడగా ఉండటంతో ఆమెను ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు. కాగా ఆస్పత్రి నుంచి కవితను తిరిగి తీహార్ జైలుకు తరలించారు. తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె అయిన కల్వకుంట్ల కవిత ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో మనీ లాండరింగ్ ఆరోపణలతో అరెస్టయిన విషయం తెలిసిందే. ఈ కుంభకోణం వెలుగులోకి వచ్చినప్పటి నుంచి ప్రధానంగా కవిత పేరు వినిపించటమే కాకుండా ఆమెపై కీలక ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో పలుమార్లు విచారణ జరిగిన ఈడీ మార్చి 15న కవితను అదుపులోకి తీసుకుంది. కాగా మార్చి 26వ తేదీ నుంచి జ్యూడీయల్ ఖైదీగా కవిత తీహార్ జైలులో ఉన్నారు. ఈ క్రమంలో బెయిల్ కోసం కవిత పలుమార్లు పిటిషన్లు దాఖలు చేయగా ప్రతిసారీ నిరాశే ఎదురవుతూ వస్తోంది. కవిత బెయిల్ పిటిషన్లను రౌస్ ఎవెన్యూ కోర్టు తిరస్కరించగా అటు ఢిల్లీ హైకోర్టు కూడా నిరాకరించింది. మరోవైపు ఈ కేసులో కవితే ప్రధాన సూత్రదారి, పాత్రదారి అంటూ ఈడీ, సీబీఐ అధికారులు వాదిస్తున్నారు. ఇలాంటి వ్యక్తికి బెయిల్ వస్తే సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని ఇప్పటికే కీలక ఆధారాలు సేకరించామంటూ అధికారులు చేస్తున్న వాదనలతో న్యాయస్థానం ఏకీభవిస్తూ రిమాండ్‌ను పొడిగిస్తూ వస్తోంది. దీంతో నాలుగు నెలలుగా జైలులోనే ఉంటున్నారు కవిత. దీంతో గతంలోనే లోబీపీతో బాధపడుతున్న కవితకు అనారోగ్య సమస్యలు తలెత్తుతుండగా మధ్య మధ్యలో జైలులోనే వైద్య సేవలు అందించినట్టు సమాచారం. ఇంటి నుంచి మెడిసిన్స్ కూడా తెప్పించినట్టు తెలుస్తోంది.

# విద్యా దీవెన స్థానంలో పాత ఫీజు రీఎంబర్స్ మెంట్ స్కీమ్

చిక్కులను తొలగించి సాధ్యమైనంత త్వరగా పోస్టులను భర్తీ చేయాలన్నారు. పూర్తి పారదర్శకంగా, టాలెంట్ ఆధారంగా లెక్చరర్ పోస్టుల భర్తీ ప్రక్రియ ఉండాలని అధికారులకు మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. యూనివర్సిటీలకు సంబంధించి అకడమిక్, ఎగ్జామినేషన్ షెడ్యూలు, క్యాలండర్ తయారుచేయాలని సూచించారు. దాంతో విద్యార్థులకు నిర్ణీత సమయంలో పరీక్షలు నిర్వహణ, ఫలితాల వెల్లడికి తేలికగా ఉంటుందని, ఈ మేరకు చర్యలు చేపట్టాలని అన్నారు.

### ప్రవేశాలు తగ్గిపోవడంపై లోకేష్ ఆందోళన

రాష్ట్రంలో గత అయిదేళ్లుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలు తగ్గిపోవడంపై మంత్రి లోకేష్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని అధికారులు సీరియస్ గా తీసుకుని, అడ్మిషన్ల పెంపుదలకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఉన్నత విద్యా సంస్థల వివరాలు, మౌలిక సదుపాయాలు, అడ్మిషన్లు, కోర్టు కేసుల వివరాలు డ్యాష్ బోర్డులో పొందుపర్చాలని అన్నారు.

### యూనివర్సిటీల ఏర్పాటుపై చర్చ

ఇంజనీరింగ్ కాలేజీలలో అడ్మిషన్ల ప్రక్రియ, ఫీజులు ఏమేరకు ఉండాలనే అంశాలపై సమావేశంలో మంత్రి లోకేష్ సమీక్షించారు. ఏపీలోని ప్రైవేటు యూనివర్సిటీల పనితీరు, అప్రెంటీస్ షిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రామ్ కు కాలేజీల సెలక్షన్, రాష్ట్రంలో శ్రీ పొట్టిశ్రీరాములు, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలు ఏర్పాటు చేయడం లాంటి అంశాలపై సమీక్షించారు. మంత్రి లోకేష్ నిర్వహించిన ఈ సమావేశంలో ఉన్నత విద్య కార్యదర్శి సౌరబ్ గౌర్, ఉన్నత విద్యశాఖ ఇన్ ఛార్జి చైర్మన్ రామ్మోహన్ రావు, కాలేజ్ ఎడ్యుకేషన్ కమిషనర్ పోలా భాస్కర్, టెక్నికల్ ఎడ్యుకేషన్ డైరక్టర్ బి.నవ్య తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ నిబంధనలే రైతులకు ఉరితాడు

ఇచ్చారన్నారు.

### కేసీఆర్‌ను ఓడించేందుకు అడ్డగోలుగా హామీలు

'ఎన్నికల సమయంలో బహిరంగ సభల్లో కిసాన్, యువ, దళిత పాలసీలను కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. రూ.2 లక్షల వరకు రైతులకు రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ ఎన్నికల ముందు హామీ ఇచ్చింది. ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీకి 6 పేజీల నిబంధనలు (రుణమాఫీ మార్గదర్శకాలు) రూపొందించింది. రుణమాఫీ జరగాలంటే తెల్లరేషన్ కార్డు తప్పనిసరి చేస్తూ నిబంధన పెట్టారు. తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ మరోసారి మోసగించింది.

### పదేళ్లుగా తెల్లరేషన్ కార్డులు జారీ చేయలేదు

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక పదేళ్ల నుంచి తెల్లరేషన్ కార్డులు మంజూరు చేయలేదు. మరోవైపు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక, రేషన్‌కార్డు దరఖాస్తులు తీసుకొని 7 నెలలయినా ఒక్కరికీ కూడా మంజూరు చేయలేదు.

ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ అడ్డదారులు తొక్కి తెలంగాణలో అధికారంలోకి వచ్చింది. అదే సమయంలో విశ్వసనీయత లేని నేత అంటూ కేసీఆర్‌ను సీఎం పీఠానికి దూరం చేశారు. కానీ తనకు ఐదేళ్ల అధికారం ఉందని, ఏమైనా చేయవచ్చు అన్నట్లు రేవంత్ రెడ్డి పరిపాలన చేస్తున్నారు. రైతుల పక్షాన నిలిచింది బీజేపీ. అందుకే మద్దతు ధరలను ఎన్డీఏ ప్రభుత్వం రెట్టింపు చేసింది. మేం నిబంధనలు ప్రకారం దేశవ్యాప్తంగా కిసాన్ సమ్మాన్ నిధి ఇస్తున్నాం. కానీ కాంగ్రెస్ రేషన్ కార్డ్ తప్పనిసరి లాంటి నిబంధనలు, ఇంటికి రూ.2 లక్షల రుణమాఫీ అంటూ సగం మంది రైతులకు రుణమాఫీ ఎగ్గొట్టే ప్రయత్నం జరుగుతుందని' ఈటల రాజేందర్ ఆరోపించారు.

### ఆకలిని భరిస్తారు, కానీ అవమానాల్ని కాదు

'రైతులకు కిసాన్ సమ్మాన్ నిధితో ప్రయోజనం చేకూర్చాం. కానీ తెలంగాణ ప్రభుత్వం రైతు రుణమాఫీకి ఆరు పేజీల నియమ నిబంధనల అవసరం ఏముంది. ఏ కండీషన్ లేకుండా అర్హులైన అందరికీ రుణాలు మాఫీ చేయాలి. నిజాలు చెబితే ప్రజలు నమ్మరని, వాళ్లు నిజాలు నమ్మాలనుకోవడం లేదని రేవంత్ రెడ్డి చెప్పిన మాటల క్లిప్ ప్రదర్శించారు. రాజకీయ పార్టీలు, నేతలు ప్రజల్ని మోసం చేయాలని చూస్తారట. కానీ కేసీఆర్ లాంటి నేతను గద్దె దింపడానికి ప్రజలు కాంగ్రెస్ ను గెలిపించారు. అంతే కానీ హస్తం పార్టీపై ప్రేమతో కాదు. నాకు తెలిసి తెలంగాణ ప్రజలు ఆకలిని భరిస్తారు. కానీ అవమానాన్ని మాత్రం భరించలేరు. ధర్మం తాత్కాలికంగా ఓడిపోవచ్చు. నీతి, నిజాయితీనే వాళ్లు కోరుకుంటారు. మోసపూరిత హామీలు నమ్మి కాంగ్రెస కు ఓట్లు వేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దారుణంగా ఓడటం ఖాయమని' బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు

# విద్యుత్ కమిషన్‌పై కేసీఆర్‌కు స్వల్ప ఊరట

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో విద్యుత్ కొనుగోళ్లు, పవర్ ప్లాంట్ల నిర్మాణాలపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం జస్టిస్ ఎల్ నరసింహా రెడ్డి కమిషన్‌ను ఏర్పాటు చేయడాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్‌పై సుప్రీం కోర్టు విచారణ చేపట్టంది. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఎదుట ఇరుపక్షాల వాదనలు వినిపించారు. పిటిషనర్ తరుపు ముకుల్ రోహత్గి, తెలంగాణ ప్రభుత్వం తరఫున సిద్ధార్థ లూథ్రా, కమిషన్ తరఫున గోపాల్‌శంకర్ నారాయణన్ తమ తమ వాదనలు వినిపించారు. ఇది పూర్తిగా రాజకీయ కక్షతో వేసిన కమిషన్ అని ముకుల్ రోహత్గీ ధర్మాసనానికి తెలిపారు. రాష్ట్రాల్లో ప్రభుత్వం మారిన ప్రతిసారి మాజీ సీఎంలపై కేసులు నమోదు చేయడం ఇటీవల కాలంలో పరిపాటిగా మారిందన్నారు. విద్యుత్ విచారణ కమిషన్ నియామకంలో ప్రభుత్వం పరిధిని అతిక్రమించిందన్నారు. ట్రిబ్యునల్స్ ఉండగా, విద్యుత్ కొనుగోలు ఒప్పందాలపై ఎలా న్యాయ విచారణ చేస్తారన్నారు. కొత్త రాష్ట్రం, విద్యుత్ సంక్షోభం నేపథ్యంలో విద్యుత్ కొనుగోలు చేసినట్లు చెప్పారు. మార్కెట్ రేట్ కంటే తక్కువగా తాము యూనిట్ 3.90 రూపాయలకే కొనుగోలు చేశామన్నారు. ఇది కక్ష సాధింపు చర్య అని విచారణకు ముందే కమిషన్ ఛైర్మన్ నరసింహా రెడ్డి ప్రెస్‌మీట్ పెట్టి దోషిగా తేల్చారాని వాదించారు. ఈఆర్సీ ఉండగా మళ్లీ విచారణ కమిషన్ అవసరం లేదన్నారు. ప్రభుత్వం తరఫున వాదనలు వినిపించిన లుథ్రా ప్రెస్ మీట్‌లో కేవలం ఎంక్వైరీ స్టేటస్ మాత్రమే చెప్పారని వెల్లడించారు. దేశవ్యాప్తంగా పవర్ ప్రాజెక్టులు అన్ని సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో నిర్మిస్తుంటే భద్రాద్రి సబ్ క్రిటికల్ టెక్నాలజీతో నిర్మించారన్నారు. దీంతో ప్రభుత్వ ఖజానాకు వ్యయం భారీగా పెరిగిందన్నారు. ఇరు పక్షాల వాదనలు విన్న సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. విద్యుత్ కమిషన్ ఛైర్మన్ ప్రెస్‌మీట్ ఎలా పెడతారని ప్రభుత్వ న్యాయవాదిని ప్రశ్నించారు. కమిషన్ ఛైర్మన్ ప్రెస్‌మీట్ పెట్టడాన్ని సీజేఐ తప్పుబట్టారు. కమిషన్ తన అభిప్రాయాలను ఎలా వ్యక్తం చేస్తారని ప్రశ్నించారు. కమిషన్ ఛైర్మన్ న్యాయం చెప్పటమే కాకుండా నిస్పక్షపాతంగా వ్యవహరించాలన్నారు. కమిషన్ నుంచి నరసింహా రెడ్డిని తప్పించి కొత్త ఛైర్మన్‌ను నియమించాలన్నారు. లంచ్ తర్వాత మధ్యాహ్నం 2 గంటలకు కమిషన్ కొత్త ఛైర్మన్ ఎవరో చెప్పాలని ఆదేశించారు.

### కేసీఆర్ పిటిషన్ డిస్మిస్

లంచ్ అనంతరం విచారణ చేపట్టిన ధర్మాసనం కేసీఆర్ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. విద్యుత్ కోనుగోళ్లపై జ్యుడీషియల్ విచారణ అనకుండా ఎంక్వైరీ కమిషన్‌గా వ్యవహరించాలని ధర్మాసనం సూచించింది. కాగా ధర్మాసనం ఆదేశాల మేరకు విచారణ నుంచి తప్పుకుంటున్నట్లు జస్టిస్ నరసింహా రెడ్డి లేఖ న్యాయస్థానానికి రాశారు. లేఖ కాపీని సుప్రీం కోర్టుకు ప్రభుత్వం తరపు న్యాయవాదులు అందించారు. వచ్చే సోమవారంలోపు కమిషన్‌కు కొత్త ఛైర్మన్‌ను నియమిస్తామని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టు ధర్మాసనానికి తెలిపింది. అనంతరం కేసీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ ముగిస్తున్నట్లు సీజేఐ చంద్రచూడ్ ప్రకటించారు.

# శ్రీశైల క్షేత్రంలో అన్నప్రసాద వితరణకు రూ, లక్ష విరాళం

### దాతకు బాండు అందజేస్తున్న ఆలయ ఈఓ పెద్ది రాజు మరియు పిఆర్ ఓ శ్రీనివాసులు



శ్రీశైలం(ప్రశ్న న్యూస్ ) శ్రీశైల మహాక్షేత్రంలో భక్తుల సౌకర్యార్థం శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణ కు హైదరాబాద్ వాస్తవ్యులు సుప్రీత రెడ్డి , 1,00,000/-విరాళాన్ని ఆలయ ఈఓ పెద్ది రాజు మరియు పిఆర్ ఓ శ్రీనివాసులు కు అందజేశారు. దాతకు స్వామి అమ్మవార్ల దర్శనం దేవస్థానం తరపున స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలు లడ్డూ ప్రసాదం అందజేశారు.

# కొత్తపాలెంలో ఆర్టీసీ బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే గణబాబు

**గోపాలపట్నం :** గోపాలపట్నం కొత్తపాలెం లో ఆర్టీసీ బస్ ను ఎమ్మెల్యే గణబాబు ప్రారంభించారు. దశాబ్ద నాటికల ఈరోజు నెరవేరిందని ఎమ్మెల్యే గణబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. కొన్ని సంవత్సరాలుగా కొత్తపాలెం ప్రజలు రైల్వే అండర్ పార్త్ బ్రిడ్జి లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడ్డారని అన్నారు. నూతన రైల్వే అండర్ పార్త్ బ్రిడ్జి ద్వారా ప్రజలకు ట్రాఫిక్ సమస్య తీరిందని అన్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి సబ్బవరం వెళ్లే బస్సు వయా చంద్రనగర్ మీదగా వెళ్లడం జరుగుతుందన్నారు. ఈరోజు అండర్ పార్త్ బ్రిడ్జి మీదగా బస్ ట్రయల్ రన్ జరిగింది.

# బాలిక అనుమానస్పద మృతి

### - నిందితుడి కోసం పోలీసుల గాలింపు



**గుంటూరు** చేబ్రోలు పోలీస్ స్టేషన్ పరిధిలోనీ కొత్తరెడ్డి పాలెం గ్రామంలోని ప్రభుత్వపాఠశాలలో 7వ తరగతి చదువుతున్న బాలిక సోమవారం ఉదయం స్కూలుకి వెళ్లి అనారోగ్యంగా ఉందంటూ స్కూల్ నుండి వెళ్లిన బాలిక స్కూల్ టైం గడిచిపోయినా ఇంటికి తిరిగి రాకపోవడంతో గ్రామంలో తల్లిదండ్రులు, స్థానికులు వెతుకుతుండగా గ్యాస్ గోడౌన్ లో పనిచేసే నాగరాజు ఇంటికి వెళ్లినట్టు తెలియడంతో బాలిక అన్నయ్య అతని ఇంటి కిటికీ నుంచి చూడగా బాలిక నిర్జీవంగా పడి ఉండడం కనిపించింది. దాంతో తలుపులు పగలకొట్టి బాలికను పరిశీలించగా అప్పటికే బాలిక మృతి చెందినట్టు స్థానికులు, తల్లిదండ్రులు గుర్తించారు. వెంటనే చేబ్రోలు పోలీస్ వారికీ ఫిర్యాదు చేయగా పోలీసులు వచ్చి సంఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నరు. సంఘటన స్థలాన్ని తెనాలి డిఎస్పి రమేష్ సందర్శించి వివరాలు సేకరిస్తున్నారు. నిందితడికి కోసం గాలిస్తున్నారు.

# ఎమ్మెల్యేలు, అధికారులతో మంత్రి కొలుసు సమిక్షా భేటీ

**ఏలూరు** నూతన ప్రభుత్వం ఏర్పడిన తరువాత మొట్ట మొదటి సారి జిల్లా లో ఎమ్మెల్యే ల తోను, జిల్లా అధికారులతో, మంత్రి కొలుసు పార్థసారధి రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసారు. ఈ సమావేశం లో నియోజకవర్గ సమస్యలు, వాటికి పరిష్కార మార్గాలు జిల్లా అధికార యంత్రాంగం దగ్గరనుండి తెలుసుకున్నారు. మంత్రి మాట్లాడుతూ ప్రజలు కనివిని ఎరుగని రీతిలో మాకు విజయం అందించారు. దానిని మేము ఒక బాధ్యత గా భావిస్తున్నాము. ఏ ప్రభుత్వం అయినా పని చెయ్యాలంటే ప్రజా ప్రతినిధులు, అధికార యంత్రాంగం కలిసి సమన్వయము తో పని చెయ్యాల్సిన అవసరం ఉంది. ప్రతి సమస్య ను కులంకుశం గా అధికారులతో చర్చించడం జరిగింది. ముందు ముందు కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రతి సమస్యను పరిష్కరించుకుంటూ ముందుకు వెళతాం, ప్రజా ప్రతినిధులు ఎల్లపుడు ప్రజలతో ఉంటూ అనేక సమస్యలు వింటూ ఉంటారు. వాటిని అధికారులు ప్రతినిధులు తో సమన్వయం

## సూర్య కంగువ సాంగ్‌లో ఎంతమంది ఆర్టిస్టులుండబోతున్నారో తెలుసా..?



కోలీవుడ్ స్టార్ హీరో సూర్య వరుస సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి పీరియాడిక్ యాక్షన్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న కంగువ సూర్య 42 ప్రాజెక్ట్‌గా తెరకెక్కుతోన్న ఈ మూవీకి శివ దర్శకత్వం వహిస్తున్నాడు. కంగువలో బాలీవుడ్ భామ దిశాపటానీ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. కంగువ ఫస్ట్ సింగిల్‌ను సూర్య బర్త్ డే సందర్భంగా లాంచ్ చేసేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారని ఇప్పటికే నెట్టింట వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. ఇదిలా ఉంటే కంగువ సాంగ్ ఎలా ఉండబోతుందో తెలియజేస్తూ క్రేజీ వార్త ఒకటి అభిమానులను ఖుషీ చేస్తోంది. ఈ పాట 1000 మంది ఆర్టిస్టులతో భారీ స్థాయిలో ఉండబోతుందని కొరియోగ్రఫర్ ఓ చిట్ చిట్ సెషన్‌లో చెప్పింది. ఈ ఒక్క అప్‌డేట్‌తో కంగువ సాంగ్ గూస్‌బంప్స్ తెప్పించడం ఖాయమని చెప్పకనే చెబుతోంది. ఫస్ట్ సాంగ్ లాంచ్ జులై 23న ఉండబోతున్నట్టు తెలుస్తోండగా.. మేకర్స్ నుంచి దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.కంగువ అక్టోబర్ 10న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. కంగువ రెండు పార్టులుగా రాబోతుంది. ఇప్పటికే లాంచ్ చేసిన కంగువ గ్లింప్స్ వీడియో, పోస్టర్లు సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. ఈ చిత్రంలో బాబీ డియోల్ ఉధిరన్ పాత్రలో నటిస్తున్నాడు.కంగువను స్టూడియో గ్రీన్-యూవీ క్రియేషన్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తుండగా.. 10 భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ చిత్రానికి రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.ఈ చిత్రాన్ని నైజాం ఏరియాలో పాపులర్ టాలీవుడ్ ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ విడుదల చేస్తోంది.

## అమ్మ కోరికను తీరుస్తున్న జాన్వీ కపూర్..!



అలనాటి అందాల తార స్వర్గీయ శ్రీదేవి ముద్దుల కూతురైన జాన్వీ కపూర్ పలు బాలీవుడ్ సినిమాలలో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. అయితే శ్రీదేవికి తన కూతురు హిందీ సినిమాలతో పాటు తెలుగు చిత్ర పరిశ్రమలో కూడా నటించి పాపులర్ హీరోయిన్ గా ఎదగాలని చాలా కోరకగా ఉండేదట. జాన్వీకపూర్ కూడా ఆ సమయం కోసం వేచి చూసేది. ఎట్టకేలకు తెలుగులో ఎన్టీఆర్ కథానాయకుడిగా కొరటాల శివ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం సినిమాలో కథానాయకురాలిగా అంగీకరించింది. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 27 న రిలీజ్ చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు.ఇక రెండో సినిమాగా ఇటీవల రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో నూతన నిర్మాత కిలారు సతీష్ కుమార్ నిర్మించే చిత్రంలో కూడా జాన్వీకపూరే హీరోయిన్ గా చేస్తుంది. ఈ సినిమా బృందం ఇటీవలే పూజా కార్యక్రమాలను పూర్తిచేసుకుంది. ఈ చిత్రం షూటింగ్ త్వరలోనే పట్టాలెక్కనుంది. ఈ సినిమాలో కన్నడ శివరాజ్ కుమార్ కూడా ఓ ముఖ్యమైన పాత్రలో నటిస్తున్నారని అంటున్నారు. దీంతో పాటు విజయ్ సేతుపతి కూడా ఈ చిత్రలో నటిస్తున్నాడని అంటున్నారు. క్రీడా నేపథ్యంలో తెరకెక్కనున్న ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఇటీవల ఈ చిత్రానికి సంబంధించిన కథా చర్చలు ప్రారంభమయ్యాయి. జాన్వికపూర్ ఈ రెండు సినిమాలతో పాటు మరో సినిమాను కూడా ఒప్పుకుంది. హీరో నాని సరసన ఓ చిత్రంలో నటించడానికి జాన్వీ అంగీరించింది. నాని హీరోగా నటించిన దసరా వంటి మాస్ బ్లాక్‌బాస్టర్ చిత్రానికి దర్శకత్వం వహించిన శ్రీకాంత్ ఓదెల ఈ సినిమాకు దర్శకుడు.
దసరా చిత్రాన్ని నిర్మించిన సుధాకర్ చెరుకూరి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇప్పటివరకు జాన్వీ కపూర్ తెలుగులో మూడు సినిమాలలో హీరోయిన్ గా నటించబోతున్నదని తెలుస్తుంది.
సో..తను టాలీవుడ్‌లో బిజీ కావాలన్న తన తల్లి శ్రీదేవి కోరిక జాన్వీకపూర్ ఇప్పుడు తీరుస్తుంది.

### వెట్రిమారన్, విజయ్ సేతుపతి

## విడుదల పార్ట్ 2 ఫస్ట్ లుక్ టైం ఫిక్స్

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో వన్ ఆఫ్ ది లీడింగ్ డైరెక్టర్‌గా కొనసాగుతున్నాడు కోలీవుడ్ డైరెక్టర్ వెట్రిమారన్ ఈ స్టార్ డైరెక్టర్ కాంపౌండ్ నుంచి సినిమా వస్తుందంటే క్రేజ్ మామూలుగా ఉండదు. వెట్రిమారన్ డైరెక్ట్ చేసిన విడుతలై పార్ట్-1 (తెలుగులో విడుదల పార్ట్ 1) ఏ స్థాయిలో హిట్టయిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. విజయ్ సేతుపతి, సూరి ప్రధాన పాత్రల్లో నటించారు.ఈ సూపర్ హిట్‌కు సీక్వెల్ విడుతలై పార్ట్ 2 కూడా రాబోతుందని తెలిసిందే. మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న అప్‌డేట్ రానే వచ్చింది. విడుదలై పార్ట్ 2 ఫస్ట్ లుక్ రేపు ఉదయం 11:30 గంటలకు లాంచ్ చేస్తున్నట్టు ప్రీ లుక్ ద్వారా తెలియజేశారు. విడుతలై పార్ట్-1లో విజయ్ సేతుపతి పెరుమాళ్ వాథియార్ పాత్ర పోషించగా.. గిరిజనులకు అండగా నిలిచే పెరుమాళ్‌గా కనిపించాడు. సీక్వెల్‌లో కూడా విజయ్ సేతుపతి పాత్ర కొనసాగనుండగా.. ఇందులో మక్కల్ సెల్వన్‌కు జోడీగా మంజు వారియర్‌నటిస్తున్నట్టు వార్తలు వస్తుండగా.. దీనిపై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. అడవి బిడ్డలైన గిరిజనులకు, పోలీసులకు మధ్య నడిచే పోరాటం నేపథ్యంలో సాగనున్న పార్ట్ 2 ఎలా ఉండబోతుందోనని క్యూరియాసిటీతో ఎదురుచూస్తున్నారు మూవీ లవర్స్. ఈ సినిమాతో కమెడియన్ సూరి హీరోగా ఎంట్రీ ఇచ్చాడని తెలిసిందే. ఎంట్రీతోనే హీరోగా మంచి బ్రేక్ అందుకున్నాడు.





## ఈ నగరానికి ఏమైంది సినిమా రోజులు గుర్తొస్తున్నాయి.. రోటి కపడా రొమాన్స్ ఈవెంట్‌లో విశ్వక్‌సేన్



హుషారు, సినిమా చూపిస్త మావ, మేం వయసుకు వచ్చాం, ప్రేమ ఇష్క్ కాదల్, పాగల్' వంటి యూత్ ఫుల్ చిత్రాలను నిర్మించిన ప్రముఖ నిర్మాత, లక్కీ మీడియా అధినేత బెక్కం వేణుగోపాల్.. సృజన్ కుమార్ బొజ్జంతో కలిసి నిర్మించిన చిత్రం 'రోటి కపడా రొమాన్స్'. హర్ష నర్రా, సందీప్ సరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా, సోనూ ఠాకూర్, నువ్వేక్ష, మేఘలేఖ, ఖుష్బూ చౌదరి హీరోహీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి విక్రమ్ రెడ్డి దర్శకుడు. ఆగస్టు 2న చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రంలోని గలీజ్ సాంగ్ ఆవిష్కరణ సోమవారం హైదరాబాద్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి మాస్‌కాదాస్ విశ్వక్‌సేన్ ముఖ్య అతిథిగా హాజరయ్యాడు. ఈ సందర్భంగా విశ్వక్‌సేన్ మాట్లాడుతూ.. నిర్మాత బెక్కం వేణుగోపాల్‌కు మంచి టేస్ట్ వుంది. లవ్‌స్టోరీస్ మీద మంచి జడ్జిమెంట్ వుంది. ప్రతి సినిమాను ఎంతో పాషన్‌తో నిర్మిస్తాడు. ఈ సినిమా టీమ్‌ను, హీరోలను చూస్తుంటే నాకు ఈ నగరానికి ఏమైంది రోజులు గుర్తొస్తున్నాయి. హీరోలు, హీరోయిన్స్ చక్కగా వున్నారు. ఈ సినిమా విజయం సాధించి టీమ్ అందరికి మంచి పేరు తీసుకరావాలి. ఈ సినిమాను థియేటర్‌లో అందరూ చూడాలి. నిర్మాతలకు మంచి వసూళ్లు రావాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో హర్ష నర్రా, సందీప్ సరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా, సోనూ ఠాకూర్, మేఘలేఖ, తదితరులు పాల్గొన్నారు. నిర్మాత సృజన్ కుమార్ బొజ్జం మట్లాడుతూ.. ఇటీవల ప్రివ్యూ వేశాం. సినిమా అందరికి బాగా నచ్చింది. సినిమాలో ఈ గలీజ్ సాంగ్‌ను చూసిన వాళ్లంతా ఈ సాంగ్‌ను విడుదల చేయమని కోరారు. అందరి కోరిక మేరకు ఈ రోజు విశ్వక్‌సేన్ చేతుల మీదుగా ఈ సాంగ్‌ను విడుదల చేశాం. తప్పకుండా చిత్రం అందర్ని అలరిస్తుందనే నమ్మకం వుంది అన్నారు. నిర్మాత బెక్కం వేణుగోపాల్ మాట్లాడుతూ.. విశ్వక్ మాకు ఎప్పుడూ సపోర్ట్‌గా వుంటాడు. కొత్తవాళ్లకు చాలా మందిని విశ్వక్ ఎంతో హెల్ప్ చేస్తున్నాడు. ఎదో ఒక కొత్త పాయింట్‌ను ప్రేక్షకులకు చెప్పాలనే వుద్దేశంతో ఇలాంటి ఓ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌ను తీశాం. దర్శకుడు విక్రమ్ రెడ్డి ఎంతో ప్రతిభావంతంగా చిత్రాన్ని తెరకెక్కించాడు. ఇటీవల యూత్‌పీపుల్‌కు షో వేశాం. వాళ్ల ఫీడ్‌బ్యాక్‌తో మాలో మరింత కాన్ఫిడెంట్ వచ్చింది. హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం చిత్రానికి ఎంతో ప్లస్ అవుతుంది. రాహుల్ ఈ గలీజ్ సాంగ్‌ను ఎంతో బాగా పాడాడు. విశ్వక్ సేన్ నాకు ఎంతో ఇనిస్పిరేషన్. ఎంతో డేరింగ్ అండ్ డాషింగ్‌గా కొత్త ప్రయోగాలు చేస్తూ సక్సెస్ అవుతుంటాడు. ఈ రోజు విశ్వక్ ఈ కార్యక్రమానికి వచ్చి సపోర్ట్ చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ చిత్రాన్ని ఆగస్టు 2న విడుదల ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నామన్నారు. దర్శకుడు విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ 'సినిమా విజయంపై చాలా విశ్వాసంతో వున్నాం. కొత్త టాలెంట్‌ను ఎంకరేజ్ చేసే మనసు వుంది. అందుకే అతను ఈరోజు మంచి స్థాయిలో వున్నాడు. ఈ సినిమా లాంగ్ జర్నీ. సినిమా గురించి ఎలాంటి డౌట్ లేదు. తప్పకుండా హిట్ కొడుతున్నాం. అయితే ఏది ఏ రేంజ్ అనేది ఆడియన్స్ చేతిలో వుంది. ఇదొక ఎమోషన్‌ల్ రైడ్. లవ్, ఎమోషన్ వుంటుంది. అన్ని రకాల ఎమోషన్స్ చిత్రంలో వుంటాయి. హర్ష నర్రా, సందీప్ సరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా, సోనూ ఠాకూర్, నువ్వేక్ష, మేఘలేఖ, ఖుష్బూ చౌదరి తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి ఆర్ట్ డైరెక్టర్: కిరణ్ మామిడి, కొరియోగ్రఫీ: జేడీ మాస్టర్, కాస్ట్యూమ్ డిజైనర్: అశ్వంత్ భైరి, ప్రతిభా రెడ్డి అసోసియేట్ ప్రొడ్యూసర్: నాగార్జున వడ్డె, డీఓపీ: సంతోష్ రెడ్డి, సంగీతం: హర్ష వర్ధన్ రామేశ్వర్, ఆర్ ఆర్ ధ్రువన్, వసంత్.జి, పాటలు: క్రిష్ణ కాంత్, కాసర్ల శ్యామ్, రఘురామ్, ఎడిటర్: విజయ్ వర్ధన్, నిర్మాతలు: బెక్కం వేణుగోపాల్, సృజన్ కుమార్ బొజ్జం కథ, స్క్రీన్‌ప్లే, మాటలు,

## సైమా 2024లో దసరా, జైలర్ హవా..
### ఎన్ని కేటగిరీల్లో నామినేట్ అయ్యాయంటే..?




దక్షిణాది సినీ పరిశ్రమలో అందించే ప్రతిష్టాత్మక పురస్కారాల్లో ఒకటి సైమా పాపులర్ అవార్డు సెర్మనీల్లో ఒకటైన సైమా 2024లో తెలుగు, తమిళ చిత్రాలు తమ హవా చాటుతున్నాయి. ఈ పురస్కారాలకు పోటీపడుతున్న సినిమాల జాబితాను సైమా టీం విడుదల చేసింది. 2023కుగాను తెలుగులో నాని నటించిన దసరా అత్యధికంగా 11 విభాగాల్లో నామినేట్ కాగా.. తమిళసూపర్ స్టార్ నటించిన జైలర్ (తమిళం)కూడా 11 విభాగాల్లో నామినేట్ అయి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచింది. జైలర్.. ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ నటుడు, ఉత్తమ కమెడియన్‌తోపాటు మరో ఎనిమిది విభాగాల్లో నామినేట్ అయింది. ఇక మలయాళం నుంచి టోవినో థామస్ నటించిన 2018, కన్నడ నుంచి దర్శన్ నటించిన కాటేరా 8 విభాగాల్లో నామినేట్ అయ్యాయి. దుబాయ్‌లో సెప్టెంబర్ 14, 15వ తేదీల్లో సైమా అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం జరుగనుంది.

# నాచారం డివిజన్‌లో నాయకులదే జోరు

**- సంఘాల పేరుతో కొంతమంది నేతల వసూల్ దందా.? - పార్టీ నాయకులకు మామూలు ఇవ్వాల్సింది లేకుంటే ఫిర్యాదులే**

**- మున్సిపల్ ఆఫీసులో కుప్పలు తెప్పలుగా నేతల ఫిర్యాదులు - ఫిర్యాదులు చెయ్యి, వసూలు చెయ్యి అన్నట్లుగా మారింది పరిస్థితి**

**- నాచారం డివిజన్ లో కొంతమంది నేతలపై కమిషనర్ దృష్టి సారించాలని బాధితుల ఆవేదన**

**నాచారం (ప్రశ్న న్యూస్)** నాయకులు అంటే సమస్యలపై పోరాడాలి, ప్రజలకు కష్టం వచ్చినప్పుడు తోడుండాలి కానీ నాచారం డివిజన్ లో పరిస్థితి అందుకు విరుద్ధంగా ఉంటుంది. ఒక్క నేత కూడా ఒక సమస్యపై స్పందించరు సమస్య తీర్చారు కానీ ఏదైనా అక్రమ నిర్మాణం జరిగిందో ఇక అంతే ఆ అక్రమ నిర్మాణ దారుడు దివాలా తీయాల్సిందే మున్సిపల్ లో కుప్పలు తెప్పలుగా ఫిర్యాదులు ఆ అక్రమ నిర్మాణంతో నాచారం డివిజన్ లో ఏదో నష్టం జరిగిపోతుంది అన్నట్టు హడావుడి చేస్తారు. ఎక్కడ సమస్యలు అక్కడనే ఉంటాయి కానీ ఆ అక్రమ నిర్మాణమే పెద్ద సమస్యగా వీళ్లకు కనిపిస్తుంది. అది కూడా వసూలు చేసే వరకే వసూలు చేసిన తర్వాత అక్రమ నిర్మాణం ఆటోమేటిక్గా సక్రమమైపోతుంది వీళ్ల దృష్టిలో దానిని అస్సలు పట్టించుకోరు, అధికారులకు ఫోన్ చేయరు. అసలు సమస్య ఉన్నట్లే ఉండదు ఎందుకంటే ఇక్కడ కొంతమంది నేతలకు కావలసింది వచ్చాయంటే అంతే ఇలా ఉంది పరిస్థితి. ఇది భారీ ఎక్స్ప్లాషన్ అంటే వసూల్ దందా ఇలా ఉంది నాచారం డివిజన్ లో పరిస్థితి అని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడ అక్రమ నిర్మాణం జరిగిన క్షణాలలో గద్దల్ల నాయకులు వాలిపోతారు. జిహెచ్ఎంసి అధికారులకు కంప్లీట్ చేసి వాళ్లపైన ఒత్తిడి చేసి డబ్బులు దండుకోవడమే పనిగా పెట్టుకున్న కొన్ని సంఘాల నేతలు. నాచారం డివిజన్ లో ఖద్దరు షర్టు వేసుకున్న ప్రతి ఒక్కడు నాయకుడే. నాచారంలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని తెలియగానే క్షణాలలో అక్కడికి వాలిపోయి వాళ్ళని బెదిరించి డబ్బులు దండుకోవడమే పనిగా పెట్టుకున్న ఖద్దరు షర్టు వేసుకున్న నేతలు కొంతమంది. మరి కొంతమంది పార్టీల పేరుతో, మరికొంత మంది కంటెస్టెడ్ నాయకులమంటూ వసూల్ దందా కొనసాగిస్తున్నారు. ఆ పార్టీ నేతలకు మామూళ్లు ఇవ్వాల్సిందే లేకుంటే అక్రమ నిర్మాణం పై ఫిర్యాదులు వస్తాయి అధికార పార్టీ అంటూ ఒకరు, ప్రతిపక్ష పార్టీ అంటూ ఒకరు, మాజీ ప్రజా ప్రతినిధి అంటూ ఇలా పార్టీల పేరు చెప్పుకొని వసూల్ చేసే పార్టీలు నాచారంలో చాలా ఉన్నాయి. ఈ నాయకులపై పోలీసులు దృష్టి సారిస్తే చాలా వరకు ఇలాంటి అరాచకాలను అరికట్టవచ్చని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీళ్ల వల్ల నాచారంలో ఒక అరాచక




పాలన కొనసాగుతుంది మరి ఇంత జరుగుతున్న పోలీసుల, ఇంటెలిజెన్స్ అధికారుల దృష్టికి రాకపోవడం విడ్డూరంగా మారింది. ఇంకో విషయం ఏమిటంటే నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో సిఐ లు కొత్తగా వచ్చారంటే ఇక ఈ వసూల్ దందా నాయకుల హడావుడి అంతా ఇంతా కాదు. ఒక పూలదండ, ఒక శాలువాతో సీఐలను కాకా పట్టే పనిలో ఉంటారు ఎందుకంటే వీళ్ళ వసూల్ దందా పై వాళ్ళ దృష్టికి వచ్చిన వదిలి పెట్టాలని అలా కాక పడుతుంటారు ఇక్కడ కొంతమంది నేతలు. నాచారంలో ఎక్కడ ఏం జరిగినా కులమతాల సంఘాలను అడ్డుపెట్టుకొని వసూళ్ల దందాలకు పాల్పడుతున్నారని వార్తలు గుప్పుమంటున్నాయి. నాచారంలో ఎక్కడ అక్రమ నిర్మాణాలు జరిగిన కంప్లైంట్ ఇచ్చి జిహెచ్ఎంసి అధికారుల పైన ఒత్తిడి తీసుకొచ్చి వసూల్ చేసుకోవడమే దందాగాపెట్టుకున్న నాయకులతో పరేషాన్ అవుతున్నారు స్థానికులు. ఇవాళ ఒక పేదవాడు నాచారం డివిజన్ లో ఇల్లు కట్టుకోవాలంటే చాలా ఇబ్బందులకు గురి కావలసి వస్తుంది. నిబంధనలకు విరుద్ధంగా ఒక పేదవాడు ఇల్లు కట్టుకున్న అంతే వాని పీల్చి పిప్పి చేస్తారు. ఈ వసూళ్ల సంస్కారం అంతా కేవలం నాచారం డివిజన్ పరిమితమైంది. ఇతర డివిజన్లలో లేకపోవడం సంతోషకరం లేకుంటే ఉప్పల్ నియోజకవర్గ ప్రజల పరిస్థితి మరింత కష్టంగా ఉండేది. ఇప్పటికైనా పోలీసులు, ఇంటెలిజెన్స్ అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేసి స్పందించి నాచారం డివిజన్ లో ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న ఈ వసూల్ దందా నాయకులపై ప్రత్యేక దృష్టి పెట్టి కఠినంగా వ్యవహరించి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా బాధిత ప్రజలు కోరుకుంటున్నారు.

# కులస్తులను నిండా ముంచుతున్న పెద్దమనుషులు

**- ఇంగిలికం చేప కుట్టి ఆసుపత్రి పాలైన మత్స్యకారుడు - నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలంటున్న గ్రామస్తులు**



**సిరిసిల్ల (ప్రశ్న న్యూస్)** రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబం కూలి నాలి చేసుకొని, పిల్లలను పోషించుకుంటున్న ఆ నిరుపేద కుటుంబాన్ని ఇంగిలీకం చేపకుట్టి ఇబ్బందులో పడేసింది. ఆ నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని "ప్రజా ప్రశ్న" దినపత్రిక విలేకరిని ఆశ్రయించింది ఆ నిరుపేద కుటుంబం. వివరాల్లోకి వెళితే రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన బోయిని బాబుది నిరుపేద కుటుంబం. ప్రతిరోజు లాగే ఆ రోజు కూడా కూలికి వెళ్లి వచ్చి ఇంట్లో ఉన్న తనని ఓ కులస్తుడు వచ్చి రేపు ఉదయం బావ చెరువులో చేపలు పడుతున్నం రావాలి అని చెప్పి వెళ్ళాడు. తాను అందరితోపాటు ఉదయం చెరువులో చేపలు పట్టడానికి వెళ్ళాడు బోయిని బాబు అందరితోపాటు తను కూడా చేపలు పట్టాడు. తనకు చేపలు పడకపోయేసరికి, కులంలో వేలంలో చేపలు కూడా కొనుకున్నాడు. తిరిగి వస్తున్న సమయంలో ఇంగిలికం చేప కాలికి కుట్టడంతో తీవ్ర నొప్పి వచ్చి ఇంటికి బయలుదేరాడు. ఇంటికి వచ్చిన తర్వాత డాక్టర్ తో ప్రధమ చికిత్స చేయించుకున్నాడు

కానీ, కాలు ఉబ్బి తీవ్ర నొప్పి రావడంతో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారు కుటుంబ సభ్యులు. పరీక్షించిన వైద్యులు మరో ఆసుపత్రికి వెళ్లాలని చెప్పడంతో ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు బాబు కుటుంబ సభ్యులు. పరీక్షించిన వైద్యులు కాలికి తక్షణమే ఆపరేషన్ చేయాలని చెప్పడంతో, బంధుమిత్రుల వద్ద అప్పుచేసి బాబుకు ఆపరేషన్ చేయించారు కుటుంబ సభ్యులు. నిరుపేద కుటుంబం రోజు కూలి చేసుకుంటేనే బ్రతికే ఆ కుటుంబం పెద్దదిక్కు ఆసుపత్రికి పాలు కావడంతో కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు ఆ కుటుంబ సభ్యులు. ఇంత ప్రమాదం జరిగి ప్రాణాల మీదికి వచ్చిన కూడా కులస్తులు పట్టించుకోకపోవడంతో కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

### 55 రూపాయల చెల్లింపుకు 4000 రూపాయల అక్రమ వసూల్

కొత్తగా సహకార సంఘంలో సభ్యత్వం పొందాలనుకునే మత్స్యకారులు 18 నుంచి 55 ఏండ్లలోపు ఉండాలి. మత్స్యకారుడికి పూసల వల అల్లడం, ఈత కొట్టడం, తెప్ప వేసుకొని చేపలు పట్టడం వంటి అర్హతలు ఉంటేనే సభ్యత్వం కల్పించనున్నారు. సభ్యుడిగా చేరాలనుకునే వారు రూ. 55 చెల్లించాల్సి ఉంటుంది. ఇందులో వాటాధనం రూ. 50, ప్రవేశ రుసుముగా రూ. 5 చెల్లించాలి. 55 రూపాయల చెల్లింపుకు బదులుగా 4000 రూపాయలు వసూలు చేశారు ఆ కుల సంఘం పెద్ద మనుషులు(పెద్ద మనుషుల రూపంలో ఉన్న బిచ్చగాళ్ళలా.?). ఎందుకు ఇలా అని ఎవరైనా ప్రశ్నిస్తే, పెద్దమనుషులను దూషించావని, ఏదో ఒక గొడవను ముందట వేసుకుని పంచాయతీ పెట్టడం.

జరిమానాలు విధించడం కుల బహిష్కరణలు చేయడం ఈ పెద్ద మనుషులు చేసే పనటా కాబట్టి ఎవరు నోరు మెదుపరు (దుష్టులకు దూరంగా ఉండాలి కాబట్టి). ఆసుపత్రి పాలైన బాబు ఈ విషయాన్ని చెప్పడం జరిగింది. దీన్నిబట్టి 157 సభ్యత్వాలకు గాను 6 లక్షల వరకు వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.

ఇంత తతంగం నడుస్తున్న రాష్ట్ర,జిల్లా స్థాయి కుల సంఘలు కానీ, అధికారులు కానీ ఏం చేయలేని దుస్థితి నెలకొని ఉంది. రాజకీయం కోసం కొందరు కులాన్ని వాడుకుంటారు. డబ్బులు దండుకోవడానికి మరికొందరు కులమనే రంగును పూలుముకుంటూ పబ్బం గడుపుతున్నారు. ఇలాంటి వారిపై తక్షణమే చర్యలు తీసుకుంటే కుల సంఘాలు కానీ, ప్రభుత్వం కానీ బద్ నామ్ కాకుండా ఉంటుందని పలువురు అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తున్నారు.

### ఆ కుటుంబానికి అండగా ముదిరాజ్ సంఘం ఉంటుంది: జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రాణవేణి లక్ష్మణ్ ముదిరాజ్

నిరుపేద కుటుంబానికి చెందిన మత్స్యకారుడు బోయిని బాబు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, అదేవిధంగా సభ్యత్వం 55 రూపాయలు ఉంటే 4000 రూపాయలు అక్రమంగా తీసుకున్న వారిపై చర్యలు తీసుకొని, తనకు డబ్బులు ఇప్పించాలని లేనియెడల చర్యలు తీసుకోక తప్పవని హెచ్చరించారు ముదిరాజ్ సంఘం నాయకులు.

# నిజమైన కాంగ్రెస్ నేతలకు గుర్తింపు లభించేనా

**- పార్టీని నమ్ముకొని 20 సంవత్సరాలు అయిన కనికరించని పెద్దలు**

**- పక్క పార్టీ నుండి వచ్చిన వాళ్లకే ప్రాధాన్యతనా.?**



**నాచారం (ప్రశ్న న్యూస్)** ఉప్పల్ నియోజకవర్గంలోగత 25 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తున్నటువంటి వ్యక్తి హెచ్ ఆర్ మోహన్ ఎంతోమంది తమ సొంత ప్రయోజనాల కోసం తన సొంత లబ్ధి కోసం పార్టీలు మారిన కష్ట మొచ్చిన నష్టం వచ్చిన పార్టీ మారని వ్యక్తి హెచ్ ఆర్ మోహన్ తను పేదవాడైన కష్టాలను అనుభవించుకుంటూ ప్రజల కోసం వెన్నంటే ఉంటూ ఆదుకున్నటువంటి వ్యక్తి మోహన్ కష్టకాలంలో పార్టీ అధికారంలో లేకున్నా తనను నమ్ముకున్న ప్రజలను నిత్యం సేవ చేస్తున్నటువంటి వ్యక్తి మోహన్ ముఖ్యంగా పది సంవత్సరాలు పార్టీ అధికారంలో లేకున్నా కాంగ్రెస్ పార్టీ పైన అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన ఎవరైనా సరే అనుచిత వ్యాఖ్యలు చేస్తే దాన్ని తిరిగి అంతే వేగంతో ఖండించినటువంటి వ్యక్తి మోహన్ ఉప్పల్ నియోజకవర్గంలో బి ఆర్ ఎస్ పార్టీని ఎక్కువగా ఎదుర్కొన్నటువంటి వ్యక్తి ఒక దశలో చెప్పాలంటే అప్పటి ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు పైన, అతని తనయుడు కేటీఆర్ పైన, మొన్నటికి మొన్న మందకృష్ణ మాదిగ పైన విరోచితమైనపోరాటం చేసిన ఘనత హెచ్ మోహన్ కె దక్కుతుంది. విరోచితమైన పోరాటం చేసి పేదవాడైన నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే బలమైన ఒక దళిత ముద్దుబిడ్డ. కాబట్టి 25 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడుతున్నటువంటి వ్యక్తికి ఒక మంచి చైర్మన్ పదవి ఇచ్చి గౌరవించవలసిందిగా అతని అభిమానులు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీని కోరుకుంటున్నారు. ఇలాంటి వ్యక్తికి గనుక మంచి పదవి ఇస్తే తద్వారా కాంగ్రెస్ పార్టీకి అలాగే తనని నమ్ముకున్న ప్రజలకు ఎక్కువగా సేవ చేసే అవకాశం ఉంటుందని ఉప్పల్ ప్రజలు కోరుకుంటున్నారు.

# రహదారులపై ప్రత్యేక దృష్టి

## - మంత్రి కోమటిరెడ్డి



**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** తెలంగాణలోని రహదారుల అభివృద్ధిపై స్పెషల్ ఫోకస్ పెట్టామని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిని 4 వరుసల నుంచి 6 వరుసలకు విస్తరించేందుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. కేంద్రం అనుమతితో త్వరలోనే టెండర్లు ఆహ్వానించనున్నట్లు చెప్పారు. మహబూబ్నగర్ జిల్లాలో పర్యటించిన మంత్రి కోమటిరెడ్డి జడ్చర్ల నియోజకవర్గంలో రూ.130కోట్ల వ్యయంతో చేపట్టే నూతన రహదారుల నిర్మాణాలకు సోమవారం జులై 15 శంకుస్థాపన చేశారు.అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో మాట్లాడిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. జిల్లా ప్రజలకు గుడ్న్యూస్ చెప్పారు. జిల్లాలో రోడ్ల అభివృద్ధికి సహకరిస్తామని చెప్పారు. జడ్చర్ల, మహబూబ్నగర్, భూత్పూర్ను కలుపుతూ కొత్తగా రింగ్ రోడ్డు ప్రాజెక్టును తీసుకువస్తామని వెల్లడించారు. హైదరాబాద్- బెంగళూరు జాతీయ రహదారి విస్తరణపైనా కీలక ప్రకటన చేశారు. ఈ రహదారిని 12 వరుసలుగా విస్తరించడానికి కేంద్ర మంత్రి గడ్కరీతో మాట్లాడామని చెప్పారు. తర్వలోనే ఈ పనులను కూడా ప్రారంభించేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. ఆరు గ్యారంటీల అమలు దిశగా తమ ప్రభుత్వం పని చేస్తోందన్నారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)**హైదరాబాద్ లో ఈ సాయంత్రం నుండి భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలతో జీహెచ్ఎంసీ, హెచ్ఎండిఎ , వాటర్ వర్క్స్ , డిఆర్ఎఫ్ , ఎన్డిఆర్ఎఫ్ బృందాలు ఇతర విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. హైదరాబాద్ లో భారీ వర్షాలు కురిస్తే లోతట్టు ప్రాంతాల్లో ఇబ్బందులు లేకుండా ఉండడం , ప్రాణ నష్టం జరగకుండా చూసుకోవాలని అధికారులకు తెలిపారు... హైదరాబాద్ లో భారీ వర్షం కురిసినప్పుడు నీళ్ళు నిల్వ ఉండే 141 వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద జీహెచ్ఎంసీ సిబ్బంది ఉండి నీళ్ళు వెంటనే వెళ్ళేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కడైతే వర్షం కురిసి ఇబ్బందులు ఉన్నాయో ఆయా ప్రాంతాల్లో అధికారులకు ప్రజలు పిర్యాదు చేసిన వెంటనే స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు.. వర్షం కురిసిన సమయంలో లోతట్టు ప్రాంతాలు వారిని అప్రమత్తం చేయాలి. పాత భవనాల వద్ద ఉన్నవారిని ఖాళీ చేపించాలి. గతంలో జరిగిన ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలి.వర్షాలు కురిసినపుడు విద్యుత్ స్థంబాల వద్ద ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. పోలీస్,జీహెచ్ఎంసీ , హెచ్ఎండిఎ వివిధ విభాగాల అధికారులు ప్రజలు ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో పని చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers".
H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588